TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
సోమవారం జూలై 22,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూలై 22,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## ఉజ్జయిని మహాకాళి అమ్మవారికి పట్టు సమర్పించిన రేవంత్





# మేడిగడ్డ.... ఏమిచేద్దాం?

- మంత్రి ఉత్తమ్‌తో కలిసి మేడిగడ్డపై సమీక్ష
- రుణమాఫీ విజయోత్సవ సభపై నేడు పార్టీ పెద్దల్ని కలిసే అవకాశం



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) వద్ద చర్చలు జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తాజా పరిస్థితులపై సమీక్షించారు. పార్టీ పెద్దలను కలవడానికి ఢిల్లీకొచ్చిన ఆయన సాయంత్రం ఇక్కడి తన అధికార నివాసంలో రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి రాహుల్‌బొజ్జా, జలవనరుల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌లతో చర్చించారు. ఒకవైపు మేడిగడ్డ మరమ్మతులు, పరీక్షలపై ఎన్‌డీఎస్‌ఏతో చర్చలు, మరోవైపు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో వచ్చిన ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రాజెక్టు పరిస్థితులను లోతుగా సమీక్షించారు. శనివారం ఎన్‌డీఎస్‌ఏ వద్ద జరిగిన సమీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం మరోసారి ఇంజినీర్లు, నిపుణులు తదితరులతో నిర్వహించే సమావేశంలో చర్చకు రాబోయే అంశాల గురించి ఆరా తీశారు. మంత్రి ఉత్తమ్ తాజా స్థితిగతుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలు, రావాల్సిన ఫలితాల గురించి తెలిపారు. సోమవారం జరగబోయే ఇంజినీర్ల స్థాయి సమావేశంలో ఈ ప్రాజెక్టు భవిష్యత్తుపై ఒక స్పష్టత వస్తుందని, దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ విజయోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించే అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకొచ్చారు. 2022 మే 6న వరంగల్‌లో జరిగిన రైతు సంఘర్షణ సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ రూ.2 లక్షల రైతు రుణమాఫీని ప్రకటించింది. దాన్ని అమలు చేసినందుకు గుర్తుగా అక్కడే వచ్చే నెలాఖరులో భారీ బహిరంగసభ నిర్వహించి మాట నిలబెట్టుకున్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా పంపాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. దీనిపై రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో చర్చించి తేదీ వివరాలు 2 పేజీలో

# తెరపివ్వని వాన

## పగలంతా ముసురు..రాత్రిళ్లు భారీ వర్షాలు



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
భద్రాచలం, కొత్తగూడెం సింగరేణి, ఉట్నూరు గ్రామీణం, పలిమెల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసి ముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు దాదాపు వెయ్యికి పైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో 14 సెం.మీ. వర్షం కురిసింది. ఆదివారం పగటిపూట కూడా చాలా జిల్లాల్లో భారీ వానలు పడ్డాయి. గోదావరి ఉగ్రరూపం దాల్చి.. భద్రాచలం వద్ద ఆదివారం రాత్రి 7 గంటలకు వరద 43 అడుగులు దాటింది. దీంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఈ సీజన్‌లో తొలిసారిగా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇక్కడ 9,32,288 క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నాయి. ఆదివారం రాత్రి 11 గంటలకు భద్రాచలం వద్ద 44.8 అడుగులకు ప్రవాహం పెరిగింది. 48 అడుగులకు చేరితే.. రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పశువుల కాపరి పంతంగి లక్ష్మయ్య(55) ఆదివారం భారీ వర్షానికి తడిసి.. చలి తీవ్రతకు మృతి చెందారని స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం బొప్పరికుంటకు చెందిన టేకం లక్ష్మణ్(22) శనివారం రాత్రి గంగాపూర్ సమీపంలోని వంకతుమ్మ వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం దాటుతున్న సమయంలో నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యారు. మరోవైపు వర్షంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది.పలుచోట్ల పంటలు నీటమునిగాయి. భారీ వర్షాలకు గోదావరి, కృష్ణా వివరాలు 2 పేజీలో

# గోదావరి ఉరకలు... కృష్ణమ్మ పరవళ్లు

- ఇరు పరీవాహకాల్లోని ప్రాజెక్టుల్లో జలకళ
- దుమ్ముగూడెం వద్ద 9.01 లక్షల క్యూసెక్కుల ప్రవాహం
- ఆలమట్టి నుంచి 1.50 లక్షల క్యూసెక్కులు దిగువకు..
- ఆలమట్టి, నారాయణపూర్ దిగువన అప్రమత్తం
- శ్రీశైలానికి ఉరకలెత్తుతున్న ప్రవాహం
- మేడిగడ్డ బ్యారేజీకి పెరుగుతున్న వరద
- గోదావరి వరదపై మంత్రి పొంగులేటి సమీక్ష



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
శ్రీరామసాగర్, రెంజల్, మహదేవపూర్, న్యూస్‌టుడే: గోదావరికి వరద పోటెత్తుతోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత మూడు రోజులుగా ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుల నుంచి వరద వచ్చి చేరుతోంది. తెలంగాణలోని గోదావరి పరీవాహకంలోనూ భారీ వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని, ముర్రేడు, కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ-అన్నారం బ్యారేజీల మధ్య వాగుల నుంచి పెద్దఎత్తున వరద వచ్చి గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో ప్రవాహం పెరుగుతోంది. వివరాలు 2 పేజీలో

# బై బై డెన్



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష రేసు నుంచి డెమోక్రటిక్ అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగారు. ఆయన అభ్యర్థిత్వంపై ఇటీవల సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతోపాటు ట్రంప్‌తో జరిగిన చర్చలో ఘోర వైఫల్యం చెందడంతో వైదొలగక తప్పని పరిస్థితి తలెత్తింది. దీంతో పార్టీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా తాను పోటీ నుంచి వైదొలగుతున్నట్లు ఆదివారం బైడెన్ ప్రకటించారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలకు, దేశ ప్రజలకు లేఖ రాశారు. ఎన్నికలకు ఇంకా 4 నెలలే మిగిలి ఉన్న సమయంలో బైడెన్ పోటీ నుంచి తప్పుకోవడంతో డెమోక్రాట్లలో అయోమయ పరిస్థితి నెలకొంది. బరిలో ఎవరు వివరాలు 2 పేజీలో

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్

## సభలో 3 శ్వేతపత్రాల విడుదల, చర్చ




**అక్షరవిజేత ఏపీ**
రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సభ వాయిదా పడుతుంది. తర్వాత అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశం జరగనుంది. ఈ దఫా సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చించాలన్నది నిర్ణయం తీసుకుంటుంది. ప్రాథమిక సమాచారం మేరకు ఈనెల 26 వరకు అంటే, ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశముంది. గవర్నర్ ప్రసంగంపై మంగళవారం చర్చ జరగనుంది. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ఉపసంహరణ బిల్లును ప్రభుత్వం మంగళవారం సభలో ప్రవేశ పెట్టనుంది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, ఎక్సైజ్ విధానం, రాష్ట్ర అప్పులు-ఆర్థిక స్థితికి సంబంధించి శ్వేతపత్రాలను విడుదల చేయనుంది. వీటిపై సభ్యులు చర్చించే అవకాశముంది.సందర్శకులకు అనుమతి లేదుశాసనసభ సమావేశాలకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. విధులకు హాజరయ్యే అధికారులు,వివరాలు 2 పేజీలో

# మేడిగడ్డపై సమీక్ష

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) వద్ద చర్చలు జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తాజా పరిస్థితులపై సమీక్షించారు. పార్టీ పెద్దలను కలవడానికి దిల్లీకొచ్చిన ఆయన సాయంత్రం ఇక్కడి తన అధికార నివాసంలో రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి రాహుల్‌బొజ్జా, జలవనరుల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌లతో చర్చించారు. ఒకవైపు మేడిగడ్డ మరమ్మతులు, పరీక్షలపై ఎన్‌డీఎస్‌ఏతో చర్చలు, మరోవైపు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో వచ్చిన ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రాజెక్టు పరిస్థితులను లోతుగా సమీక్షించారు. శనివారం ఎన్‌డీఎస్‌ఏ వద్ద జరిగిన సమీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం మరోసారి ఇంజినీర్లు, నిపుణులు తదితరులతో నిర్వహించే సమావేశంలో చర్చకు రాబోయే అంశాల గురించి ఆరా తీశారు. మంత్రి ఉత్తమ్ తాజా స్థితిగతుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలు, రావాల్సిన ఫలితాల గురించి తెలిపారు. సోమవారం జరగబోయే ఇంజినీర్ల స్థాయి సమావేశంలో ఈ ప్రాజెక్టు భవిష్యత్తుపై ఒక స్పష్టత వస్తుందని, దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు.

**రాహుల్‌ను ఆహ్వానించేందుకు...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ విజయోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించే అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకొచ్చారు. 2022 మే 6న వరంగల్‌లో జరిగిన రైతు సంఘర్షణ సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ రూ.2 లక్షల రైతు రుణమాఫీని ప్రకటించింది. దాన్ని అమలు చేసినందుకు గుర్తుగా అక్కడే వచ్చే నెలాఖరులో భారీ బహిరంగసభ నిర్వహించి మాట నిలబెట్టుకున్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా పంపాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. దీనిపై రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో చర్చించి తేదీ నిర్ణయించాలన్న భావనతో ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం దిల్లీ చేరుకున్న ఆయన రాత్రి 9 గంటలవరకూ పార్టీనేతలెవర్నీ కలవలేదు. సోమవారం కలిసి చర్చించిన అనంతరం హైదరాబాద్ తిరుగుపయనమవుతారని తెలిసింది.

# బైడెన్ వైదొలగెన్..

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష రేసు నుంచి డెమోక్రటిక్ అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగారు. ఆయన అభ్యర్థిత్వంపై ఇటీవల సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతోపాటు ట్రంప్‌తో జరిగిన చర్చలో ఘోర వైఫల్యం చెందడంతో వైదొలగక తప్పని పరిస్థితి తలెత్తింది. దీంతో పార్టీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా తాను పోటీ నుంచి వైదొలగుతున్నట్లు ఆదివారం బైడెన్ ప్రకటించారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలకు, దేశ ప్రజలకు లేఖ రాశారు. ఎన్నికలకు ఇంకా 4 నెలలే మిగిలి ఉన్న సమయంలో బైడెన్ పోటీ నుంచి తప్పుకోవడంతో డెమోక్రాట్లలో అయోమయ పరిస్థితి నెలకొంది. బరిలో ఎవరు నిలుస్తారన్న దానిపై ఉత్కంఠకు తెరలేచింది. లేఖలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు కృతజ్ఞతలు చెప్పిన బైడెన్.. ఆమె అభ్యర్థిత్వానికి మద్దతు పలుకుతూ ఆ తర్వాత సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. 'ఈ రోజు నా పూర్తి మద్దతును హారిస్‌కు ఇస్తున్నా. ఆమె అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తున్నా. డెమోక్రాట్లు ఐక్యంగా ట్రంప్‌ను ఓడించండి' అని ఆయన పేర్కొన్నారు. డెమోక్రాట్లలోనూ ఎక్కువ మంది 59 ఏళ్ల హారిస్‌వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున ఆమే సురక్షిత అభ్యర్థి అవుతారనేది వారి అంచనా. అయితే కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్, ఇల్లినోయీ గవర్నర్ జేబీ ప్రిట్జ్‌కెర్ బరిలో నిలిచే అవకాశముంది. మిషిగన్ గవర్నర్ విట్మర్ పేరు తెరపైకి వచ్చినా తాను పోటీలో లేనని ఆమె ప్రకటించారు. వచ్చే నెల 19 నుంచి 22 మధ్య షికాగోలో జరిగే సమావేశంలో అభ్యర్థిని ఎన్నుకుంటారు.'రెండోసారి ఎన్నికల్లో విజయం సాధించాలని నాకు గట్టి కోరిక ఉన్నా పార్టీ, దేశ ప్రయోజనాల కోసం వైదొలగుతున్నా. అధ్యక్షుడిగా నా బాధ్యతలను పూర్తి చేయడంపై దృష్టి పెడతా' అని లేఖలో బైడెన్ పేర్కొన్నారు. 81 ఏళ్ల బైడెన్ ఇటీవల పలు ప్రచార సభల్లో తడబడ్డారు. దీంతోపాటు ట్రంప్‌తో జరిగిన చర్చలో ఘోరంగా విఫలమయ్యారు. ఆయన ప్రస్తుతం కొవిడ్‌తో ఐసొలేషన్‌లో ఉన్నారు. ఇటీవల జరిగిన ప్రైమరీల్లో 95శాతం డెమోక్రాట్ ప్రతినిధులు బైడెన్‌కు మద్దతు పలికారు. ఆయన అనూహ్యంగా వైదొలగడంతో మరోసారి వారంతా మరో అభ్యర్థిని ఎన్నుకోవాల్సి రావొచ్చు. వాస్తవానికి ఇలా అభ్యర్థి అర్ధాంతరంగా వైదొలిగితే ఏం చేయాలన్న విషయంపై ఎవరికీ అవగాహన లేదు. ఇదే తొలిసారి కావడంతో ఏం చేయాలన్న దానిపై రానున్న కొన్ని రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

దేశ చరిత్రలో అత్యంత చెత్త అధ్యక్షుడు బైడెన్ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. డెమోక్రాటిక్ నామినీగా బైడెన్ వైదొలిగిన అనంతరం ఆయన స్పందించారు. కమలా హారిస్ అభ్యర్థి అయితే తాను మరింత సులభంగా ఓడిస్తానని స్పష్టం చేశారు.

**బైడెన్ లేఖలో ఏముందంటే..**

'దేశ నిర్మాణం కోసం చరిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్నాం. వృద్ధులకు చౌకగా ఔషధాలను అందించడం, అమెరికన్లకు వైద్య చికిత్సలను అందుబాటులోకి తేవడం, గత 30 ఏళ్లలో తుపాకుల నుంచి రక్షణకు చట్టాన్ని చేయడం, సుప్రీంకోర్టుకు మొదటి అఫ్రో అమెరికన్‌ను నియమించడం, వాతావరణ మార్పులపై చట్టం తేవడం మన విజయాలు. మీ సహకారంతోనే కరోనాపై విజయం సాధించాం. ఆర్థిక సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొన్నాం. మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నిక కావాలనేది నా ఉద్దేశం. వచ్చే వారం జాతినుద్దేశించి ప్రసంగిస్తా. నాతోపాటుపని చేసిన కమలా హారిస్‌కు కృతజ్ఞతలు' అని బైడెన్ లేఖలో పేర్కొన్నారు. బైడెన్ ఎన్నికల బరి నుంచి వైదొలగడంతో అందరి దృష్టి కమలా హారిస్‌పైనే పడింది. పైగా అధ్యక్షుడు ఆమెకు మద్దతు పలకడం ఉత్కంఠకు కారణమవుతోంది. బైడెన్ అంగీకరించగానే హారిస్ అభ్యర్థి కాబోరు. వచ్చే నెలలో జరిగే పార్టీ సదస్సులోనే అభ్యర్థి నిర్ణయమవుతారు. 4,700 మంది ప్రతినిధులు అభ్యర్థిని ఆమోదించాల్సి ఉంటుంది. మళ్లీ ప్రతినిధులతోపాటు సూర్ డెలిగేట్లు, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షుల మద్దతును హారిస్ కూడగట్టుకోవాల్సిందే.

# తెరపివ్వని వాన

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

శ్రీరామసాగర్, రెంజల్, మహదేవపూర్, న్యూస్‌టుడే: గోదావరికి వరద పోటెత్తుతోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత మూడు రోజులుగా ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుల నుంచి వరద వచ్చి చేరుతోంది. తెలంగాణలోని గోదావరి పరీవాహకంలోనూ భారీ వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని, ముర్రేడు, కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ-అన్నారం బ్యారేజీల మధ్య వాగుల నుంచి పెద్దఎత్తున వరద వచ్చి గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో ప్రవాహం పెరుగుతోంది. ఆదివారం సాయంత్రం నాటికి మేడిగడ్డ వద్ద 5.52 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. అన్నారం బ్యారేజీకి 16,850 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో 66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇంద్రావతి కలిసిన అనంతరం సమ్మక్క బ్యారేజీ వద్ద 8.23 లక్షల క్యూసెక్కులు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ఆనకట్ట వద్ద 9.01 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి(43 అడుగులు)ని నది దాటింది. నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గకపోవడంతో మరికొంత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శ్రీరామసాగర్ జలాశయం(ఎస్సారెస్పీ)లోకి ఎగువ నుంచి 18,518 క్యూసెక్కుల వరద చేరుతోంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి జలాశయంలో ఆదివారం ఉదయం నాలుగు వరద గేట్లు ఎత్తారు. మధ్యాహ్నానికి వరద తగ్గడంతో ఒక గేటు మూసేసి మూడు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలానికి 96 వేల క్యూసెక్కులు కృష్ణా నదిలో ఎగువన వరద పెరుగుతోంది. కర్ణాటకలో ఆలమట్టి, నారాయణపూర్ జలాశయాల కింద అప్రమత్తత ప్రకటించారు. ఆదివారం సాయంత్రానికి ఎగువ నుంచి భారీ ప్రవాహాలు వస్తుండటంతో ఆలమట్టి నుంచి దిగువకు 1.50 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలను ప్రారంభించారు. ఇది మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కర్ణాటక జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. నారాయణపూర్ నుంచి 25 గేట్లు తెరిచి 1.45 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో జూరాలకు వరద పెరిగింది. ప్రాజెక్టు 22 గేట్లను తెరిచారు. స్పిల్‌వే ద్వారా 84,238 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ద్వారా 30,407 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం వద్ద 96 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా 822.5 అడుగులకు చేరింది. అలాగే నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలకు గాను 41.70 టీఎంసీలకు చేరుకుంది.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

**సందర్శకులకు అనుమతి లేదు**

శాసనసభ సమావేశాలకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి మాత్రమే పాస్‌లు ఇవ్వనున్నారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుల ప్రమాణ స్వీకార సమయంలో సందర్శకులు పెద్దఎత్తున రావడంతో గ్యాలరీలు కిక్కిరిశాయి. గందరగోళ పరిస్థితుల కారణంగా సభ్యులకూ ఇబ్బంది కలిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సమావేశాలకు సందర్శకులను వెంట తీసుకురావద్దని ఎమ్మెల్యేలకు సూచించినట్లు సమాచారం. ఇక, శాసనసభ మీడియా పాయింట్‌ను ఐదేళ్ల తర్వాత పునరుద్ధరించారు.

**పసుపు దుస్తులతో అసెంబ్లీకి**

అసెంబ్లీ సమావేశాలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తెదేపా శాసనసభాపక్షం రాజధాని వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించనుంది. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి హాజరుకానున్నారు. వీరంతా పసుపు రంగు దుస్తులు, కండువా ధరించనున్నారు. తొలిరోజు సమావేశాలు ముగిశాక మధ్యాహ్నం 2.30 గంటలకు అసెంబ్లీలోని కమిటీ నంబర్ హాలు-1లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెదేపా శాసనసభాపక్ష సమావేశం జరగనుంది.

# ఆలిండియా సర్వీసుల్లో దివ్యాంగుల కోటా ఎందుకు?

## స్మితా సభర్వాల్ వ్యాఖ్యలు పలువురు నెటిజన్ల ఖండన



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

ఆలిండియా సర్వీసుల్లో దివ్యాంగుల కోటాపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ తన వ్యక్తిగత ఎక్స్ ఖాతాలో చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపాయి. దివ్యాంగులను అవమానించేలా, వారి శక్తిసామర్థ్యాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ దివ్యాంగ సంఘాలతో పాటు పలువురు ఎంపీలు, న్యాయవాదులు విమర్శించారు. పూజా ఖేద్కర్ ఉదంతం, యూపీఎస్సీ ఛైర్మన్ రాజీనామా నేపథ్యంలో.. ఆమె 'ఎక్స్'లో ఏమన్నారంటే.. "ఈ చర్చ మరింత విస్తృతమవుతున్న నేపథ్యంలో.. దివ్యాంగులను గౌరవిస్తూనే.. విమానయాన సంస్థ దివ్యాంగులను పైలట్‌గా నియమిస్తుందా? వైకల్యం కలిగిన సర్జన్‌ను మీరు నమ్మకంతో విశ్వసిస్తారా? ఆలిండియా సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఓఎస్‌లు క్షేత్రస్థాయిలో పనిచేయాల్సినవి. ఎక్కువ గంటలు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రజల ఫిర్యాదులను ఓపికగా వినాల్సి ఉంటుంది. ఈ పనులకు శారీరక దృఢత్వం అవసరం. ఇలాంటి అత్యున్నత సర్వీసులో అసలు ఈ కోటా ఎందుకవసరం? నేను కేవలం అడుగుతున్నా" అని పేర్కొన్నారు. కాగా, స్మితా సభర్వాల్ వ్యాఖ్యలను పలువురు నెటిజన్లు ఖండించారు. "వైకల్యం అనేది శక్తి, మేధస్సుపై ఎలాంటి ప్రభావం చూపించదు. ఈ పోస్టు చూస్తోంటే వైవిధ్యం, జ్ఞానోదయం చాలా అవసరమని తెలుస్తోంది" అని సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ కరుణ అన్నారు. "ఈ పోస్ట్ చూస్తోంటే బ్యూరోక్రాట్లు తమ పరిమిత ఆలోచనలు, ప్రత్యేక అధికారాలు ఎలా చూపిస్తున్నారో అర్థమవుతోంది" అని ఎంపీ ప్రియాంకా చతుర్వేది ఎక్స్‌లో పేర్కొన్నారు. స్మితా సభర్వాల్ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, ఆమె క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల ఆర్థిక సహకార సంస్థ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య డిమాండ్ చేశారు. స్మితాసభర్వాల్ పోస్ట్‌ను ఉపసంహరించుకోవాలని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు కోరారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

## దేవరకొండ గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**

దేవరకొండలోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం నిర్వహిస్తున్న గురు పౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి సన్మానం చేసారు. స్వామి అనుగ్రహం అందరూ పొందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నరసింహ, నీల బుచ్చయ్య, కొర్ర రాంసింగ్, పాపా నాయక్, పాండు నాయక్, సీతయ్య భద్రయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్..



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**

దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 346 మంది లబ్ధిదారులకు సుమారు కోటి రూపాయల వరకు గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బాలునాయక్ ఆదివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సామాన్యులకు ప్రజాప్రభుత్వం కష్టకాలంలో అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాధవ రెడ్డి, నరసింహారెడ్డి, కొర్ర రామ్సింగ్, సిరాజ్ ఖాన్, మారుపాక సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

## పంచామృత పాలరాస అభిషేకం కూరగాయలతో అలంకరణ



**అక్షర విజేత కొండపాక**

వ్యాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, మర్పడగ క్షేత్రంలో ఆదివారం నాడు గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా అమ్మవారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు అనంతరం పట్టువస్త్రాలతో అలంకరించి వివిధరకాల కూరగాయలు ఫలపుష్పాలతో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు.తర్వాత వ్యాస పంచక పూజ జరిగింది.దేవీ నవావరణ హవనం పూర్ణాహుతి లలితా సహస్రనామ పారాయణం జరిగాయి.మోహనకృష్ణ శర్మ,వేదవ్యాస శర్మ త్రిగుళ్ళ విష్ణు అర్చకులు రంజిత్ తదితరులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు సరాఫ్ మోహన్ దాస్, గట్టు విఠల్ చీకోటి మల్లికార్జున్ రామచంద్రారెడ్డి శ్రీశైలం దేవసాని మల్లేశం మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**అక్షర విజేత జగిత్యాల్ టౌన్**

జగిత్యాలజిల్లా కేంద్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ అరేజ్ అలెర్ట్ జారీ చేసిన దృశ్య జగిత్యాల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. భారీ వర్షాల ముప్పు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విద్యుత్ సమస్యలుంటే కౌన్సిలర్లుకు, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉద్యోగులు, అధికారు అందుబాటులో ఉండాలన్నారు.వర్షాల వల్ల కలిగే సిజినల్ వ్యాధులు రాకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ, చెత్తను తమ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అప్పగించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న గృహములలో ఉండకూడదని, అలాగే విద్యుత్ స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదని, ప్రజలు అధికారుల, ప్రజాప్రతినిధుల సూచనలు సలహాలు పాటించాలన్నారు..



# భారతీయ సంస్కృతిలో గురువు కు అత్యంత ఉన్నత స్థానం

## మెదక్ భౌతిక ప్రముఖ్ ముత్యం కృష్ణ

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:**

భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యంత ఉన్నత స్థానం కలదని మెదక్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ ముత్యం కృష్ణ అన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేట లోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్లో గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆది గురువు వేదవ్యాసుని జయంతి పురస్కరించుకొని గురుదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సనాతన సంస్కృతిలో అనాదిగా గురు పరంపర కొనసాగుతుందన్నారు. ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన రెండు సంవత్సరాల బాలుడు రియాన్స్ రావు గంగాజల్ రూపంలో సుమారుగా 1500 రూపాయలను గురుదక్షిణగా సమర్పించారు.మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్. గ్రామ పెద్దలు కిష్టారెడ్డి . జస్వంత్ మల్లేశం. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు, వీరప్ప సతీష్ గౌడ్.రవి



వర్మ . మల్లేశం. మధు శ్రీనివాస్ సంతోష్ కుమార్, శైలేష్ అధిక సంఖ్యలో స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హెడ్ కోటర్ అయినా ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో వైద్యం కరువు

**డాక్టర్ల నిర్లక్ష్యం వైఖరి**

**ట్రీట్మెంట్ చేయకుండా బాతకానిలకే పరిమితమైన డాక్టర్లు**

**పాము కరిచిందని వ్యక్తి వస్తే**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు ఇంత నిర్లక్ష్యం ఏంటి**

**అని డాక్టర్లపై మండిపడుతున్న ప్రజానికం .**

**ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో**

**పాము కరిచిన మహిళకి వైద్యం కరువు**



**అక్షర విజేత ఖమ్మం**

పాము కరిచిన మహిళకు వైద్యం కరువైన సంఘటన జిల్లా ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం వివరాల్లోకి వెళితే పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బి.వెంకటమ్మ (70) సం" కూలి పనిలో భాగంగా పొలంలో పనికి వెళితే పాము కాటు వేసింది.దీంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళితే ఒపి రాయడానికి సుమారు 15 నిమిషాలు పట్టిందంటూ బాధితులు తెలిపారు. ఆ తరువాత మళ్ళీ లోపలికి వెళితే టెస్టు చేయించుకొని రండి అంటూ బాధితులకు డాక్టర్లు అన్నారన్నారు. ఆ తరువాత ఫైల్ తీసుకొని రండి అంటూ ముగ్గురు డాక్టర్లు సమయం వృధా చేసి ఒకే చోట కూర్చొని నవ్వుతూ ముచ్చట్లు పెట్టుకుంటూ జోకులు వేసుకుంటూ పాము కరిసిన బాధితురాలి కుటుంబ సభ్యులు వారిపై మండిపడ్డారు. కనీసం పాము కరిచి నడవలేని స్థితిలో ఉన్న మహిళను కుర్చీ లోంచి లేచి వచ్చి చూడరా మేడం అని అడిగితే అరవకండి అంటూ దురుసుగా సమాధానం చెప్తున్న వైనం. ఇట్లాంటి పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మంచి వైద్యం అందించాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిరుపేద ప్రజలకు వైద్యం అందే పరిస్థితులు కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.నిర్ణీత సమయానికి ఉదయం రావాల్సిన వైద్య సిబ్బంది తమకు నచ్చిన సమయానికి వస్తూ మధ్యాహ్నం లోపే ఇంటిదారి పడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.. ఈ సందర్భంగా బాధితురాలు వెంకటమ్మ మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఉన్న ఇలాకలో ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది పేషెంట్లపై వ్యవహరిస్తున్న తీరు నిర్లక్ష్యం సరైనది కాదని వారిపై విరుచుకుపడ్డారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ వైద్యం కోసం వచ్చిన ప్రజలను బానిసలుగా చూడటం సరైనది కాదంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా వైద్యశాఖ తక్షణమే చర్యలు తీసుకొని పేషంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని, తన లాగా వేరొక పేషెంట్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా అధికారులను, ముగ్గురు మంత్రులను బాధితులు కోరారు.



# ముువ్వ విజయ్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన

## కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మువ్వా విజయ్ బాబుకు నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నవాబ్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాద్ లోని మువ్వా విజయ్ బాబు నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూలమాల వేసి శాలువాతో విజయ్ బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, వై మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఏడుపాయల్లో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవాలు

-వైభవంగా శ్రీ గురుదత్త యగసహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గా మహా విద్యా యజ్ఞ-యాగములు

-భారీగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు





అక్షరవిజేత, పాపన్నపేట

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి పుణ్యక్షేత్రంలో పవిత్ర గురు పౌర్ణమి ఉత్సవాలు అంగరవైభవంగా జరిగాయి.ఏడు పాయల యజ్ఞశాలలో శ్రీ వనదుర్గా భవాని ప్రీత్యర్థం శ్రీ గురుదత్త యగసహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గా మహావిద్య, యాగ మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏడుపాయల ఆలయ పాలక మండలి చైర్మన్ ఎస్ బాలాగౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్- ఏడుపాయల ఆలయ కార్య నిర్వహణ అధికారి డి కృష్ణ ప్రసాద్, క్రతు నిర్వాహకులు చండీ పీఠం శ్రీ మాత చారిటబుల్ ట్రస్ట్ త్రిషక్యాత్మక పరమ శివానందులు కొంకపాక రాధాకృష్ణమూర్తి- సీతా కుమారి ల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. కంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో- రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి శుభాశీస్సులతో సకల జన సంరక్షణార్థం, షడ్విధ ఈతి బాధ నివారణార్థం,విశ్వ మానవ కళ్యాణం కొరకు, పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా వనదుర్గాదేవి సన్నిధిలో మహోత్సవాలు నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం మంగళవాయిద్యం, వన దుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకం, విశేష అలంకరణ, వనదుర్గాదేవి అమ్మవారికి సారే సమర్పణ, తీర్థప్రసాద వినియోగములు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనం, రిత్విక్ కరణం, దీక్షాధారణ, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, త్రిశక్త్యాత్మక, చండి వనదుర్గా పూజ ప్రధాన కలశ స్థాపనలు, అనుస్థానములు, పారాయణలు, సాయంత్రం అగ్ని మధనం, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన హోమములు, గణపతి, సౌర నరసింహ, రుద్ర వనదుర్గ మహా విద్య యాగములు, మహా నివేదన, మంత్రపుష్ప నిరాజనంలో తీర్థ ప్రసాదాలు వితరణ, రాత్రి నుండి ఉదయం వరకు లక్ష్మి బీజ సంపుటిత, అహోరాత్ర శ్రీ సూక్త పారాయణములు నిర్వహించామని తెలిపారు. పూర్వక ఉత్తరాంగ సహిత వనదుర్గా షడ వరనార్చనలు, శక్తి పంచాయతన, పూర్వక శ్రీ దత్త యాగం, మహా పూర్ణాహుతి, సుహాసిని పూజ, వటుక పూజ, బాల పూజ, దంపతీ పూజ, అవబృందం, ఆశీర్వచనం యజ్ఞ ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. గణపతి అర్చన, సూర్య నమస్కారములు, లక్ష్మీ నరసింహ పారాయణం, మహన్యాస పూర్వక, నవగ్రహ, పాశుపత రుద్రాభిషేకములు, వనదుర్గా మహా విద్య, పారాయణలు విశేషంగా జరిగాయన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి నిర్వహించిన యాగములలో పాల్గొని యజ్ఞ ప్రసాదములు, అన్నదానాన్ని స్వీకరించారు. ఏడుపాయల్లో ఈ ఉత్సవాలను నిర్వహించడం భక్తి పారవశ్యం వెల్లివిరిసిందని, ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. వనదుర్గాదేవి అమ్మవారిని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి దర్శించుకొని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# మల్లిఖార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



అక్షర విజేత, కొమురవెల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా కొమురవెల్లి దేవస్థానానికి మల్లిఖార్జున స్వామిని ఆదివారం రోజున దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగులు నాగమల్ల శ్రీనివాస్ సువర్ణ గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులు పేద కుటుంబానికి చెందిన వీరికి ఉండడానికి ఇల్లు లేదు కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉండడం వల్ల గుంట భూమి కూడా లేదు వీరికి ఒక్క కొడుకు నాగమళ్ళ సాగర్ వీరి పేద పరిస్థితి వల్ల సాగర్ ని కూడా చదివించలేక పోయారు. సాగర్ దేవస్థానంలో కూలి పనులు చేస్తూ కుటుంబం గడుస్తున్న పరిస్థితి మా కుటుంబం ఇల్లు లేక ఆర్థిక ఇబ్బందుల వల్ల కష్టంగా ఉందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు అయినాపూర్ లో కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికిన సందర్భంగా నాగమల్ల శ్రీనివాస్ తీన్మార్ మల్లన్నకు వినతి పత్రం ఇచ్చి తమ బాధను విన్నవించుకోవడం జరిగింది. దీనికి తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించి హైదరాబాద్ కు వీరిని తీసుకొని తమ ఆఫీసుకు తీసుకు రమ్మని స్థానిక నాయకులకు చెప్పడం జరిగింది.

# రుణమాఫీ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలవడం ఖాయం

## రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

## రైతును రాజుగా చూడడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రైతు పక్షపాతి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నవాబ్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నవాబు పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నెరవేర్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుపుకుందని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం శుభపరిణామమని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని అన్నారు. భవిష్యత్తులో ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా పరుగులు పెట్టడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో



రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రుణమాఫీ వలన రైతుల ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు.

# అక్కమాదేవిని దర్శించుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ







అక్షర విజేత:అచ్చంపేట

అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట గ్రామ శివారు లో నల్లమల అడవుల్లో ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యటించారు.అనంతరం అక్కమదేవి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు.నల్లమల అరణ్యంలో ఉన్న కృష్ణ నదుల మధ్య బోటింగ్ చేసి అడవి అందాలను వీక్షించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నల్లమల్ల అడవులలో పర్యటకాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున, అంతటి మల్లేష్,హరి నారాయణ పాల్గొన్నారు.అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట గ్రామ శివారు లో నల్లమల అడవుల్లో ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యటించారు.అనంతరం అక్కమదేవి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు.నల్లమల అరణ్యంలో ఉన్న కృష్ణ నదుల మధ్య బోటింగ్ చేసి అడవి అందాలను వీక్షించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నల్లమల్ల అడవులలో పర్యటకాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున, అంతటి మల్లేష్,హరి నారాయణ పాల్గొన్నారు.

# శ్రీ విజయ దుర్గ మల్లికార్జున స్వామి క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు

అక్షర విజేత కొండపాక

ఇతిహాస,పురాణాలను మానవాళికి అందించి వేదవ్యాసుడు ప్రపంచానికి మహోపకారం చేశారని దేవీ ఉపాసకులు చెప్పెల హరినాథశర్మ అన్నారు.కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం నాడు గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వేదవ్యాసుని జన్మదినాన్ని గురుపౌర్ణమిగా జరుపుకోవడం గురుదక్షిణ సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు గురువు జ్ఞానస్వరూపుడై అంతఃకరణం ద్వారా మంచి చెడులను సూచిస్తుంటాడని నిరంతరం మంచిని ఆచరిస్తూ ధర్మబద్ధమైన జీవనం గడపడమే గురు దక్షిణ అని విజయదుర్గా ఉపాసకులు చెప్పెల హరినాథశర్మ అన్నారు.గురు పౌర్ణమి రోజున గురుమండల రూపిణిగా అమ్మవారిని అర్చించు కోవడం విశేషమన్నారు.కృష్ణుడు,వ్యాసుడు, ఆదిశంకరులు సనకసనందనాదులను, గురుత్రయాన్ని అర్చించు కోవడమే వ్యాసం పంచక పూజ అని తెలిపారు.ఆషాఢమాసంలో విజయదుర్గా మాతను శాకంబరిగా దర్శించుకోవడం వల్ల భక్తులకు సర్వసౌభాగ్యాలు కలుగుతాయని తెలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

# ఫలాంబరీదేవీగా వనదుర్గాభవాని

## ఆధ్యాత్మిక శోభ- భక్తి పారవశ్యంతో ఓలలాడుతున్న ఏడుపాయల

చండీయాగం - యజ్ఞ హెూమాలు

ఏడుపాయల్లో పోటెత్తిన భక్తజనం

వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు

అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

అక్షరవిజేత,పాపన్నపేట


తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారు ఆషాఢమాసం మూడో ఆదివారం ఫలాంబరీదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. క్షేత్రంలో భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. యజ్ఞశాలలో కొనసాగుతున్న గురుపౌర్ణమి ఉత్సవాలు శ్రీ వన దుర్గా భవాని ప్రీత్యర్థం శ్రీ గురుదత్త యగ సహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గ మహా విద్య, యాగ మహెూత్సవాలు, మహా యజ్ఞ యాగములు, హెూమములలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని దుర్గాదేవి అమ్మవారిని, భక్తి శ్రద్ధలతో దర్శించుకొని అమ్మావారికి పాత్రులయ్యారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం,గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు పార్థీవ శర్మ నేతృత్వంలో అర్చక బృందం





ప్రత్యేకంగా వివిధ రకాల ఫలాలతో ఫలాంబరీదేవీగా అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్, రాముశర్మ,పవన్ శర్మ తదితర అర్చకులు ఆషాఢమాస, వ్యాసపౌర్ణమి విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వర్ణంలో దుర్గాదేవి అమ్మవారు ఫలాలతో ఫలాంబరీదేవీగా దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు.ఆలయ గర్భాలయంలో, యజ్ఞశాలలో నిర్వహిస్తున్న హెూమాల్లో పాల్గొని అమ్మవారిని ఆలయ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ధర్మకర్తలు దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. డప్పుచప్పులు...బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హెూరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్,ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



అక్షర విజేత మరిపెడ:-

ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్-డాక్టర్ ప్రమీల దంపతులు ఆదివారం గురుపౌర్ణమి పండుగ పురస్కరించుకుని విజయవాడలో దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులు ఆకాంక్షించారు దేవస్థానం పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## జవాన్ వెంకటేష్ పార్థివ దేహానికి పుష్పగుచ్చం వేసి నివాళులర్పించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి.



అక్షర విజేత బనగానపల్లె,

నంద్యాల జిల్లా ఆవుకు మండలంలోని జునూతల గ్రామంలో నిన్నటి రోజు జవాన్ వెంకటేష్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసినదే. అందులో భాగంగా ఈరోజు రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి జునూతల గ్రామం వెళ్లి జవాన్ వెంకటేష్ పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం వేసి నివాళులర్పించారు. అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆషాడ పౌర్ణమి వేపాకులతో పూజలు



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని గ్రామాలలో జోరుగా ఆషాడ పౌర్ణమి సందర్భంగా రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉంటూ పంటలు బాగా పండించుకుని జీవించాలని వేపాకులతో పూజలు చేశారు అదే రోజు గురు పౌర్ణమి కావడంతో గురువులకు పెద్దలకు పాద పూజలు నిర్వహించారు

# జవహార్ నగర్ మేయర్, కమీషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

అక్షర విజేత జవహార్ నగర్ కాప్రా

వీధి కుక్కల దాడిలో మ్రుతి చెందిన బాలుడి కుటుంబాన్ని ఆదుకోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటి చేసిన డిమాండ్. ఐదు రోజుల కిందట వికలాంగుల కాలనీ, ఆదర్శ్ నగర్ ప్రాంతంలో ఏడాదిన్నర పసిబాలుడిపై వీధి కుక్కలు చేసిన దాడిలో మ్రుతి చెందిన విహాన్ అనే పసి బాలుడి తల్లిదండ్రులను ఆదుకోవడంలో స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, పాలకవర్గం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ మేయర్, కమీషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ శనివారం రోజు డిమాండ్ చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి, కాప్రా, జవహార్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్, వికలాంగుల కాలనీ ప్రదాన రహదారి పక్కన గల మగ్దుమ్ భవన్ లో 2024, జూలై-20 న కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు షేక్ మస్తాన్ బీ అధ్యక్షతన ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీలోని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్ కుమార్, ఐ.ఎఫ్.టియు. శివబాబు, అభ్యదయ ఉద్యమ రచయిత, ప్రజా కవి, కళాకారుడు షేక్ మీరా, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, ఆదర్శ్ నగర్ ప్రసిడెంట్ కిశోర్ తో పాటు బాలుడి తల్లిదండ్రులైన భరత్ కుమార్, వెంకట లక్ష్మీ, వారి బంధు మిత్రులు నర్సింహ్మాచారి, సాయి కిరణ్ చారి, చిట్టి, సుకన్య, ప్రసాద్ తధితరులు సమావేశానికి హాజరైయ్యారు. 16 వ తేదీన వీధి కుక్కుల దాడిలో పసిబాలుడి ప్రణాలు కోల్పోయిన ఘటనలో యావత్ సభ్యసమాజాన్ని తీవ్రంగా కలిచివేసిన విషయం అందరికి తెలిసినదే. ఈసందర్భంగా వివిధ రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, స్థానిక భస్తి ప్రజలు కలిసి మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమంలో బాగంగా జరిపిన ధర్నాలో మేయర్ శాంతి గౌడ్ తరపున బాలుడి బాదిత కుటుంబానికి డబుల్ బెడ్ రూం గానీ లేదా ఆదర్శ్ నగర్ కాలనీలోనే ప్లాటు గానీ కేటాస్తామని, అందుకు తనదే బాద్యత అని దొంతగాని కోటేష్ గౌడ్ స్పష్టంగా హామి ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్పోరేషన్ ఆఫీసులో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని కమీషనర్ తేజ్ మోహన్ కూడ చెప్పారు. ఈపై రెండు డిమాండ్లను ఇచ్చిన హామీమేరకు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండ బాదితులకు వెంటనే అమలు జరిగేలా చూడాలని కోరారు. మరియు స్థానిక మేయర్, డిప్యూటి మేయర్ పాలకవర్గం, అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎం.పి. ఈటెల రాజేందర్ వెంటనే స్పందించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. తగిన ఎక్స్ గ్రేషియా అందేలా చూడాలని ఈ సందర్భంగా బాదితులతో పాటు ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. లేనియెడల ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ భవిష్యత్తులో పై డిమాండ్ల పరిష్కారానికి ప్రజా ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ భవిష్యత్తులో పై డిమాండ్ల పరిష్కారానికి ప్రజా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తుందని హెచ్చరించారు. వీధి కుక్కల ఘటన జరగడానికి స్థానిక అధికార పాలవర్గం, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా బావించి, నైతిక బాద్యతగా గుర్తించి, తక్షణం న్యాయమైన, ప్రజాస్వామికమైన బాదిత పసిబాలుడి కుటుంబం, బంధు మిత్రులతో పాటు ప్రజా సంఘాలు పెట్టిన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# భారీగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మొగుళ్లపల్లి ఎస్ఐ బి అశోక్

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్లలోంచి ఎవరు బయటకు రావద్దని మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎస్ఐ బి అశోక్ మొగుళ్లపల్లి మండల పరిధిలోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీస్ సహాయం పొందాలన్నారు. మత్స్యకారులు చేపల



వేటకు వెళ్ళవద్దని, నదులు, చెరువుల వద్ద సెల్ఫీ ఫోటోలు దిగవద్దని, ఈత కొట్టడానికి వాగులలోకి, చెరువులలోకి వెళ్లకూడదని తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సాధించాలని సూచనలను చేశారు. ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ..పోలీసులకు సహకరించాలని, ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్ళవద్దన్నారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిధిలావస్థల్లో ఉన్న భవనాల్లో ఉండకూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫర్మర్లు ముట్టుకోవద్దన్నారు. ఎవ్వరు కూడా ఎట్టి పరిస్థితుల్లో చేపల వేటకు వెళ్ళవద్దన్నారు.

విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION
విజేత NEWS



# ఇందిరా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే

**-గత పాలకుల నిర్లక్ష్యమే కారణం.**

**-మహిళ ఫోన్ కాల్ కు స్పందించిన ఎమ్మెల్యే.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తిఇందిరా కాలనీవాసులకు ఎర్రగట్టుకుంటా వల్ల తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని ఓ మహిళ చేసిన ఫోన్ కాల్కు స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టారు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కుంట వద్ద జరుగుతున్న అత్యవసర పనులను ఆయన పరిశీలించారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలోని నీరు జనావాసలలోకి రాకుండా ఉండేందుకు కాలువను ఏర్పాటు చేయించారు. కాలనివాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకాల మహేష్ కు సూచించారు.గత పాలకులు చేసిన పనులకు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుంట వల్ల ఎవరికి ఇబ్బందులు రాకుండా చూడాలని కాలనీవాసులు ఎమ్మెల్యేతో వాపోయారు ప్రస్తుతం కుంటలు నీళ్లు ఉన్నాయని వర్షాలు ఆగిన తర్వాత అందుకు కావలసిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లి సమన్వయ కర్త లక్కాకుల సతీష్, బొంబాయి మన్నెంకొండ, కాలనీవాసులు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**- పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన**

**- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించి.. భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# ప్రసూతిని ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే.

**-చిన్నారులు బాలింతలు గర్భవతులకు మెరుగైన వైద్యం అందించాలి.**

**-వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా కేంద్రం లోని( ఎం సి హెచ్) ప్రసూతి ఆసుపత్రిని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు ఆస్పత్రిలో బాలింతలకు చిన్నారులకు, గర్భవతులకు అందించే వైద్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు చిన్నారులకు, బాలింతలకు గర్భవతులకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ ప్రాముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ పట్టణ కౌన్సిలర్లు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ సత్యమ్మ శరవంద మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓ బి సి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ శశి శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిలిమ్స్ లో సీటు సాధించిన ఖమ్మం జిల్లా వాసి సాయి అలేఖ్య

**-సీఎం చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి అందుకున్న సాయి అలేఖ్య**

**-యూపీఎస్సీ ప్రిలిమ్స్ లో కూడా అత్యధిక మార్కులు సాధించిన అలేఖ్య.**

**-ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు బహుమతి ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.**

**-ఆల్ ఇండియా లెవెల్ లో 938వ ర్యాంకు సాధించిన అలేఖ్య.**

అక్షర విజేత ఖమ్మం :-

పొరుగు రాష్ట్రాల నుంచే ఇప్పటివరకు ఎక్కువమంది ఐఏఎస్ ఐపీఎస్ లు కొట్టడం జరుగుతుంది కానీ సాయి అలేఖ్య మన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామంలో పుట్టి ఆల్ ఇండియా లెవెల్ లో మంచి ర్యాంకు సాధించి పలువురు ప్రముఖులచే అభినందనలు వెల్లువెత్తునాయి. సాయి అలేఖ్య తండ్రి మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రకాష్ రావు గారి ఏకైక కుమార్తె ప్రకాష్ రావు విధులు నిర్వహిస్తూ వారి కుమార్తెను ఐఏఎస్, ఐపీఎస్ కొట్టాలనే పట్టుదలతో ఫస్ట్ నుంచి కూడా చదువును వెనకాడకుండా ఉన్నత విద్యలను చదివించి వారి కళ నెరవేర్చే విధంగా వారి పాప సాయి అలేఖ్య మన ముందు ఉండటం విశేషం. అలాగే ఈ సాయి అలేఖ్య లాగానే మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువమంది చదువుకొని ఐఏఎస్ ,ఐపీఎస్ కొట్టాలని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహ బహుమతులు అందజేసి ఎంతో ఉత్తేజపరిచి వారికి ప్రభుత్వం వారికి అన్ని రకాలుగా అండదండలు ఉంటాయని సభాముఖంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



అక్షర విజేత కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలో గురుపూర్ణిమ పురస్కరించుకొని వేప చెట్ట హనుమాన్ దేవాలయంలోని శిరిడి సాయి నాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది అదేవిధంగా భగవాన్ శ్రీ సత్య సాయి భజన మండలి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొనడం జరిగినది స్వామివారి తీర్థ ప్రసాద తీసుకొని స్వామివారి కృపకు పాతులైనారు

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో బానోత్ ఉత్తేజ్

**విజయం ఖాయమంటున్న యూత్ నాయకులు.**



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో ఖమ్మం నగరానికి చెందిన యూత్ నాయకుడు బానోత్ ఉత్తేజ్ పోటీలో నిలిచాడు. మూడు రోజుల క్రితమే "విత్ ఐవైసీ" యాప్ ద్వారా నామినేషన్ దాఖలు చేశాడు. యూత్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న ఉత్తేజ్ కు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులు, ఏళ్లుగా వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉండడం లాంటి అంశాలతో పాటు సేవా దృక్పథం కలిగిన ఉత్తేజ్ విజయం ఖాయమని జిల్లాలోని యూత్ నాయకులందరూ పేర్కొంటున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో యూత్ నాయకులందరూ వారి అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉత్తేజ్ కోరుతున్నాడు.

# నా భర్త మృతదేహాన్ని బెహరన్ స్వగ్రామానికి తెప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోండి



అక్షర, విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరి వినోద్(35) సంవత్సరాలు బెహరన్ లో తన భర్త విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తన భర్త శవాన్ని స్వ గ్రామానికి గ్రామానికి తెప్పించాలని భార్య యమున వేడుకున్నారు. తమది నిరుపేద కుటుంబమని చిన్న కుమారుడు, ఒక కుమార్తె కలిగి ఉన్నారని తన భర్త పొట్ట చేత పట్టుకుని కుటుంబ పోషణ కోసం బెహరన్ దేశానికి వెళ్ళాడని అన్నారు. గత రెండు రోజుల క్రితం మంగళవారం రోజున తన భర్త విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని తమ భర్త శవాన్ని స్వగ్రామానికి తెప్పించి తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని మృతుని భార్య మాకూరి యమునా మొరపెట్టుకున్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

## గణపురం, భూపాలపల్లిలో జరిగిన గురుపౌర్ణమి వేడుకలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం తో పాటు భూపాలపల్లి పట్టణం టీ-2 క్వార్టర్స్ లోని సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. దర్శనం చేసుకున్న అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానవులంతా సత్యం, ధ్యానం, ధర్మంతో కూడిన జీవన గమ్యాన్ని ఏర్పరుచుకోవాలని కోరారు. వేద వ్యాసుడి ఉపదేశాన్ని పాటించాలని సూచించారు. అదేవిధంగా, గురువుల పట్ల శిష్యులు అమితమైన గౌరవంతో మెలగాలని అన్నారు. అనంతరం భూపాలపల్లి టీ-2 క్వార్టర్స్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని, అన్నదానం చేశారు. ఈ గురు పౌర్ణమి వేడుకలల్లో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేస్తే శాసించే స్థాయికి బీసీలు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
దేశంలో బీసీ కులగణన చేస్తే ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయి వరకు బీసీలు ఎదుగుతారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం అయన పాత్రికేయులతో మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రాతిపాదికన వాటా, రిజర్వేషన్లు దక్కాలంటే బీసీలు ఐక్యంగా ఒకటవ్వాలన్నారు. దేశంలో కులగణన చేపడితే 60 శాతం పైగా ఉన్న బీసీలే ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉంటారన్నారు. రాజకీయ పార్టీలు బీసీల లెక్కలు తీయకుండా తొక్కి వేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ కులగణన చేస్తామని ప్రకటించిన బిజెపి..అధికారంలోకి రాగానే మాట మార్చి బీసీ కులాల లెక్కలు తీస్తే దేశ సమగ్రత దెబ్బతింటుందని కొత్త రాగం అందుకుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసి బీసీలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని..లేదంటే బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా నాటి మండల్ కమిషన్ నుండి నేటి మోదీ ప్రభుత్వం వరకు చరిత్రలో మిగిలిపోతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మోర్తాడ్ ముసలమ్మ చెరువును పరిశీలించిన వీడీసీ సభ్యులు



అక్షర, విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల జిల్లాలోనే అతి పెద్ద చెరువుగా మోర్తాడ్ ముసలమ్మ చెరువు అని స్థానికులు పేర్కొంటారు. వాతావరణ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మోర్తాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తోపాటు, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు నూతుల రాజేందర్, సబ్బాని సంపత్ లు కలిసి ఆదివారం మోర్తాడ్ ముసలమ్మ చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. చెరువులోకి వరద నీరు, వర్షపు నీరు వచ్చి చేరిందా లేదా, ఒకవేళ వర్షపు నీరు, వరద నీరు వచ్చి చేరితే ఎలా చర్యలు చేపట్టాలి అనే విషయంపై చర్చించారు. ముందస్తుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముసలమ్మ చెరువును పరిశీలించడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

# భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులపై అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి..-

### జిల్లా అధికారులతో కలిసి మొరంచపల్లి వాగు ఉధృతి పరిశీలనలోఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
భూపాలపల్లి నియోజకవర్గంలో గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులపై ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఆదివారం సాయంత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డిఈ ప్రసాద్, భూపాలపల్లి ఎమ్మార్వో, ఎంపీడీవో శ్రీనివాసులు, యం.డి ఇక్బాల్, భూపాలపల్లి ఎస్సై ప్రసాద్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి మొరంచపల్లి వాగు ఉధృతి తో పాటు పరిసరాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. వరద ఉధృతి గల వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎవరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లోద్దని విజప్తి చేశారు.గతేడాది ఇదే నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

### గంటకు గంటకు వాగు ఉధృతి పెరుగుతుంది.. పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ అధికారులు అలెర్ట్ గా ఉండాలి

### - అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

మొరంచవాగు వరద ఉధృతి ప్రతీ గంటకు గంటకు పెరుగుతుందని, స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ అధికారులు మరింత అలర్ట్ గా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచనలు చేశారు. మొరంచవాగు మూడవ ప్రమాద హెచ్చరికకు చేరుకునే సమయానికి గ్రామంలోని ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామంలో గతంలో వచ్చిన వరదలతో చాలా ఆస్తి, ప్రాణస్టం సంభవించిందని అలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# ఖమ్మం నగరములో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం లో ఘనంగా నిర్వహించిన బోనాల మహోత్సవం







అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
స్థానిక పంపింగ్ బెల్ రోడ్డులోని ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెద్ద ఎత్తున బోనాల పండుగను నిర్వహించినారు 30వ డివిజన్ పంపింగ్ విల్ రోడ్డు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు పెద్దమ్మ తల్లి దర్శనాన్ని నిమిత్తం బోనాలను అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ పెద్దమ్మ దీవెనలు ప్రజలందరికీ అందజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అదేవిధంగా శ్రీ పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా జరుపుకుంటున్న అందుకు ఆలయ కమిటీ వారిచే నిర్ణయించబడింది కావున భక్తులు ఎవరు ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరం కూడా అమ్మవారికి ఆషాడ బోనాల పండుగ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని బోనాలను సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అగ్రహం పొందాలని ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ వాళ్ళు తెలియజేసినారు .అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కాల కమల విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ శాశ్వత చైర్మన్ బొల్లం సోమయ్య యాదవ్, అధ్యక్షులు బొమ్మ దేవర పిచ్చయ్య, అధ్యక్షులు పుణ్యబోయిన శ్రవణ్, కుమార్ ప్రధాన కార్యదర్శి బండి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు సారిక రాము, కోశాధికారి ముక్కాల రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరు సురేష్, సహాయ కార్యదర్శి అంకతి పాపారావు, గౌరవ సలహాదారులు రుద్ర గాని ఉపేందర్, సారిక పాపారావు, దేవరగట్ల విష్ణుమూర్తి, కోయిల వీరభద్రం, బలం వెంకయ్య, ప్రచార కార్యదర్శి గుడిసి రాంబాబు, బొడ్ల రాజేష్, ముదిగొండ సైదులు, జంగం రమేష్, ఉప్పులపల్లి ఆనంద్, కర్రి బ్రహ్మాజీ, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, మల్లెల అప్పారావు, దేవరగట్ల చిన్న రామారావు, అంగోతు పంతులు, బొల్లం వెంకన్న, బైరబోయిన వెంకటేష్, నూకల వెంకటరమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### -పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన.

### -నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించి.. భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి

అక్షర, విజేత మోర్తాడ్ :
గత రెండు రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయని, మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు బయటకు వెళ్ళవద్దని, పిల్లలను బయట తిరగనివ్వవద్దని రోడ్లపై వరద నీరు ప్రవహించే ప్రాంతం నుండి వెళ్లవద్దని అధికారులు కోరారు. బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ సీ.ఐ. పి. నవీన్, భీంగల్ మండల ఎస్సై హరి ప్రసాద్,మోర్తాడ్ మండల ఎస్సై జి ,అనిల్ కుమార్ రెడ్డి, ఏరుగట్ల మండల ఎస్సై మర్చందర్, బాల్కొండ మండలఎస్సై, యాసిర్ ఆరాపత్ ,కమ్మర్ పెల్లి మండలఎస్సై, రాజశేఖర్, భీంగల్ సి.ఐ. భీంగల్ ఎస్సై, ముప్కల్ ఎస్సై, మెండోరా మండల ఎస్సై, శ్రీనివాస్ యాదవ్, వేల్పూర్ ఎస్సై, తో పాటు, మోర్తాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఆయా మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు,మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ , మోర్తాడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపుప్పల అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిర్మాజి గోపి, విద్యుత్ శాఖ అధికారులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే మరో రెండు మూడు రోజులు జిల్లాలో, బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ,ఆయా గ్రామాల్లో నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది అని అధికారులు అన్నారు. దీంతో రైతులు సైతం తమ పంట పొలాల్లోకి వెళ్ళవద్దని, ఒకవేళ అత్యవసరం అనుకుంటే పొలాల్లోకి వెళ్లి అక్కడ తమ పనులు చేసుకొని, విద్యుత్ స్తంభాలను గాని, మోటార్ల వద్దకు గాని, వెళ్ళవద్దని, వాటిని ముట్టుకోవద్దని అధికారులు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు వర్షాల వల్ల తడిసిపోయి ఉండడం వల్ల విద్యుత్ శాఖ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యుత్ స్తంభాలను పిల్లలు, మహిళలు, యువకులు ఇతర వ్యక్తులు ముట్టుకోవద్దని వివిధ శాఖల అధికారులు హెచ్చరించారు. వాగులు ,వంకలు, చెరువులు, కుంటలు,ఓర్రెలు సైతం వర్షాల వల్ల వరద నీరు ప్రవహించే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్యలు తలెత్తితే సంబంధిత పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, గ్రామపంచాయతీ



కార్యదర్శులకు గాని ఫోన్ ద్వారా విన్నవించాలని, వెంటనే సంబంధిత అధికారులు వచ్చి సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. అంతేకాకుండా పాత ఇల్లు, శిధిలవస్థకు కూలిపోయే అవకాశాలు ఉంటే, వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో గాని, సంబంధిత అంగన్వాడి కేంద్రంలో గాని నివాస ఉండాలని వారు కోరారు.

# మహాలక్ష్మి అమ్మవారికి బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర, నిజామాబాద్ సిటి : వినాయక్ నగర్ లక్ష్మి సిల్వ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో ఒకటి బోనాల పండుగని రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కొలవడం అనవయితీగా వస్తుందని,భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజలు చేసి, నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వచ్చినట్లు భక్తులందరు భావిస్తారని అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అమ్మవారు ఇందూర్ నగర ప్రజలందరిని అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 22 వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య,లింగం ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి



నారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్, కార్తీక్,ముందడ పవన్, సతీష్, హరీష్, కృష్ణ,బాబీ సింగ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ పంచాక్షరి మహామంత్ర కోటి జప యజ్ఞ సామూహిక ఇష్టలింగార్చన అర్చన సమాప్తి.



అక్షర విజేత సంగారెడ్డి
సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం చౌకీ మఠం నందు శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు 1008 డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న సామూహిక ఇష్ట లింగార్చన, శివ పంచాక్షరి మహామంత్ర కోటి జప యజ్ఞము కార్యక్రమంలో భాగంగా ఈరోజు గురుపౌర్ణమి పురస్కరించుకొని ఒకేరోజు కోటి జపయజ్ఞాన్ని సంపూర్ణం గావించారు.గురు పౌర్ణమి పర్వదినాన అత్యధిక సంఖ్యలో భక్తులు, పాల్గొనడం జరిగింది , జగద్గురువుల ఇష్ట లింగార్చన మరియు పాదపూజ కార్యక్రమం లో భాగంగా భక్తులు విశేషమైనటువంటి పూలమాలలతో, బిల్వా మాలలతో స్వామివారిని పూజించారు. జగద్గురువులు మాట్లాడుతూ నేటితో శివ పంచాక్షరి జప యజ్ఞం సంపూర్ణం గావించడం జరిగిందని మరియు లోకమంతా సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆశీస్సులు అందజేశారుసుమారు 3000 మంది భక్తులతో చౌకీమఠం అంతా కూడా శివనామస్మరణతో మారుమోగింది.పౌర్ణమి రోజు గురువుల సన్నిధిలో జప కార్యక్రమాలు చేయడం ఎంతో అదృష్టమని అధ్యక్షులు చీల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో రాచయ్య స్వామి



రంజోల్, వీరశైవ వేదాగమ పాఠశాల షాద్నగర్ ప్రధాన ఆచార్యులు సంగయ్య స్వామి, పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ వీరశైవ సమాజం గౌరవ సభ్యులు, అర్చక పురోహితులు చౌకీ మఠం సమాజం గౌరవ సభ్యులు భక్తులు పాల్గొని గురువుగారి దర్శనము తదుపరి మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# అర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**- సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

అక్షర విజేత, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
ఆర్యవైశ్యులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జగిరిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో అభివృద్ధిలో ఆర్యవైశ్యల ప్రాత ప్రముఖమైందన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలకు పరిమితం కాకుండా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య పేదలతోపాటు ఇతర వర్గాల పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించని పరిస్థితిలో సంఘం ద్వారా తాగునీరు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం పేద కుటుంబాల వివాహాలకోసం ఆర్థిక చేయూతనందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్ రాందాస్ నాయక్, జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి



ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వర్ రావు, శారద, విజయ్ భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వర్ రావు, శారద, విజయ్ భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాలకు తాడిపత్రాలు అందజేసిన ఎన్.ఎస్. యు. ఐ. నాయకులు.



అక్షర, విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని దేవన్ పల్లి గ్రామానికి అది సమీపంలో గల తాళ్లకుంటలో గుడిసెలలో నివసిస్తున్న కుటుంబాలకు వర్షాకాలంలో ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఎన్. ఎస్. యు. ఐ. జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహ్మాన్ , బాల్కొండ నియోజకవర్గం ఎన్.ఎస్.యు. ఐ. జనరల్ కార్యదర్శి మొండి దినేష్ తమ సొంత ఖర్చులతో తాటి పత్రాలను పంపిణీ చేశారు. ఆదివారం తాళ్లకుంటలో వర్షాకాలంలో గుడిసెలలో నివసిస్తు నాన్న ఇబ్బందులకు గురవుతున్న కుటుంబాల సభ్యులను గుర్తించి తాటి పత్రాలను అందజేశారు. టి పత్రాలు అందజేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులకు తాళ్లకుంట గుడిసెలలో నివాసముంటున్న నిరుపేద కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్. ఎస్. యు. ఐ. నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో గుడిసెలలో గాని, రోడ్లపై గాని నిరుపేదలను గుర్తించి వారికి తగిన సహాయం యువజన సంఘాలు చేసేందుకు ముందుకు రావాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ యువ నాయకులు కార్తీక్, రేశ్వంత్, రిషి, రహిల్, అరవింద్, హర్షిత్, పలువురు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన గుంతను పూడ్చిన యువకులు




అక్షర, విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బట్టాపూర్, ఎల్కటూర్ గ్రామాల మధ్య గల రోడ్డుపై ప్రమాదకరమైన భారీ గుంతను పూడ్చివేశారు. వర్షాకాలం కావడంతో గుంతలో నిత్యం ప్రయాణించే వాహనదారులు ప్రమాదానికి గురి కాకుండా ముందస్తుగా భట్టాపూర్ యువకులు కాంక్రీట్ సిమెంట్ కలిపి గుంతను పూడ్చివేశారు. గతంలో ఈ గుంత వలన ఎందరో ప్రమాదానికి గురయ్యారని, ఈ సారి వర్షాకాలంలో ప్రమాదానికి గురి కాకుండా ముందస్తుగా గుంతను పూడ్చి వేసినట్లు బట్టాపూర్ గ్రామ యువకులు తెలిపారు. దీంతో బట్ట పూర్, ఎల్కటూర్ గ్రామస్తులు, రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు సైతం యువత చేసిన పనికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు దయానంద నాయక్, భూషణ వేణి గంగాధర్ యాదవ్, నరసయ్య యాదవ్, అశోక్, కుందేలభూమేష్, మనోజ్, రమేష్ గౌడ్, ఇమామ్, నూకల గంగాధర్, కాటిపల్లి సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ రోడ్డు తవ్వేసిన రైతు. రోడ్డును పట్టించుకోని అధికారులు.



అక్షర విజేత. రామాయపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల, తాండ వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డును తవ్వి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతుందని వాహన చోదకులు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా గుంత తీసి అందులో పైపువేసి దానిపై గడ్డి వేయడం జరిగిందని అక్కడి రైతులు తెలిపారు. పూర్తిస్థాయిలో రోడ్డుపై తీసిన గుంతలో మట్టి వేయలేదని వాహన చోదకులు, రైతులు తెలిపారు. పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోని రోడ్డుకు అడ్డంగా తీసిన గుంతను వెంటనే బాగు చేయించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## కూటమి ప్రభుత్వం వచ్చిన కొనసాగుతున్న వైసిపి హవా. సిఎహెచ్ స్కూల్ వార్డెన్ మార్పు ఒక్క రోజుకే పరిమితమా.వైసిపి నాయకుల ఒత్తిడికి తలోగ్గుతున్నారా.విచారం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు.

**అరకు లోయ అక్షర విజేత**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మన్య ప్రాంతం అరకులోయలో మాత్రం వైసిపి హవానే కొనసాగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న ఆనందంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇతర సమస్యలపై దృష్టి సారించకపోవడంతో వైసీపీ నాయకులు తమ హవాని కొనసాగిస్తూనే ఉన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పట్టణంలోని కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అధ్వాన్నమెను,ఇతర సమస్యలపై ఆంధ్ర ప్రభ దినపత్రిక ఇటీవల వరుస వార్తా కథనాలు ప్రచు రించింది.ఈ కథనాలకు స్పందించిన అధికారులు సిఏహెచ్ ఆశ్రమ పాఠశాలలో విచారణ కూడా చేపట్టారు.ఈ విచారణలు విద్యార్థులు తమ గోడును వినిపించుకున్నారు.వార్డెన్ సక్రమంగా మెనూ అమలు చేయడం లేదని అర్ధాకలితో ఉంచుతున్నారని సమస్యలపై స్పందించడం లేదని విద్యార్థులు చెప్పినట్లుగా మండల ఏటిడబ్ల్యూఓ మల్లికార్జునరావు ఆంధ్రప్రభకు తెలియజేయడం కూడా జరిగింది.వార్డెన్ ను మార్పు చేస్తున్నట్లు కూడా ప్రకటించడం కూడా జరిగింది.ఇక్కడే మరో సమస్య ఉత్పన్నం అయ్యింది. వైసీపీ ప్రముఖ నాయకుడు అద్వాన్న మెనూ పెడుతున్న వార్డెన్ కు మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తుంది. వార్డెన్ ను అధికారులు మార్పు చేసినప్పటికీ వైసీపీ ప్రముఖ నాయకుడు మాత్రం ఆవార్డెన్ ను కొనసాగించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది.అధికారులు కూడా వైసిపి ప్రముఖ నాయకుడి ఒత్తిళ్లకు తలొగ్గి ఆ వార్డెన్నే కొనసాగించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా ఇక్కడ ప్రముఖంగా చెప్పుకుంటున్నారు.విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించి సమస్యలను పట్టించుకోకుండా ఉన్న వార్డెన్ ను వైసీపీ ప్రముఖ నాయకుడు ఏ విధంగా మద్దతు పలుకుతారని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు.ఒక్క వార్డెన్ ఆర్థిక అభివృద్ధి కోసం 850 మంది విద్యార్థులను అర్ధాకలితో అలమటించేలా చేస్తారా అంటూ తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు,ప్రజాసంఘాల ప్రతినిధులు మండిపడుతున్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడవలసిన వైసీపీ నాయకుడు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకురావడం వార్డెన్ కొనసాగించాలనుకోవడం ఎంతవరకు సబబని ఈ ప్రాంతంలో ప్రజలు ప్రముఖంగా చర్చించుకుంటున్నారు. అధికారులు కూడా ఏ విధంగా ప్రముఖ నాయకుడు ఒత్తిళ్లకు తలొగ్గుతారని వారంతా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రముఖ నాయకుడి ఒత్తిల్లకు లొంగి విద్యార్థుల జీవితాలతో అధికారులు చెలగాటం ఆడుతార అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధ్వాన్న మెనూతో విద్యార్థులను అవస్థలకు గురిచేస్తూ



పాఠశాలలో సమస్యలను గాలికి వదిలేస్తున్న వార్డెన్ ను యధావిధిగా కొనసాగిస్తే పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉండగా మార్పు చేసిన వార్డెన్ తిరిగి కొనసాగించాలని కొంతమంది అధికారులు ప్రయత్నిస్తే జిల్లా కలెక్టర్ పాడే ఐటిడిఏ పిఓ మౌనింగా ఉండిపోతారా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.అరకులోయ ప్రాంతంలో వైసిపి హవా కొనసాగుతుంటే కూటమి ప్రభుత్వ నేతలు ఏమి చేస్తున్నారనే వాదన కూడా ఇక్కడ వినిపిస్తుంది.అరకులోయ సిఏహెచ్ స్కూల్లో జరుగుతున్న పరిణామాలపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక దృష్టి సారించి వైసీపీ నాయకుడు హావాకు చెక్ పెట్టి తమ ప్రభుత్వ పాలన ఇది అంటూ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.లేనిపక్షంలో అరకులోయలో ముందు ముందు కూడా వైసిపి హవానే కొనసాగి టిడిపి మసకబారే అవకాశం ఉందని టిడిపి అభిమానులే చెప్పుకుంటున్నారు.ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ స్పందించి సిఏహెచ్ స్కూల్లో ఒక సీనియర్ మంచి వార్డెన్ నియమించి విద్యార్థుల భవితకు బాటలు వేయాలని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## సుంకరమెట్ట బాక్సైట్ కొండవద్ద కళ్లు చెదిరే అక్రమ రిసార్ట్స్ నిర్మాణాలు.. ఋషి కొండను తలపిస్తున్న గంగగూడి కొండలు..జీ ప్లస్ త్రీ నిర్మాణాల అనుమతుల పై అనుమానాలు..పట్టించుకోని అధికారులు ..మండిపడుతున్న గిరిజనులు.





**అరకులోయ అక్షర విజేత.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని సుంకర మెట్ట గంగగుడిబాక్సైట్ కొండ వద్ద కళ్లు చెదిరే అక్రమ జీ ప్లస్ రిసార్ట్స్ నిర్మాణాలుజోరుగా సాగుతున్నాయిఇక్కడ కనిపిస్తున్న దృశ్యాలు మరో ఋషికొండను తలపిస్తున్నాయి.. కొండలను పిండిచేసి..చట్టాలను చుట్టలుగా మార్చుకొని అత్యాధునిక పద్ధతి లో ఖరీదైన మెటీరియల్ తొజీప్లస్ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులూ ఎందుకు పట్టించు కోవడం లేదనే ప్రశ్నలు ఉత్పన్న ము అవుతున్నాయి. జీప్లస్ రిసార్ట్స్ నిర్మాణాలకు పంచాయతీ, రెవెన్యూ అనుమతులపై అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.అరకులోయ మన్య ప్రాంతంలో ఒక్క భవనం నిర్మించాలంటేనే అనేక చట్టాలు అడ్డు వస్తాయి అటువంటిది మన్య ప్రాంతం మారుమూల పటిష్టంగా చట్టాలు అమలులో ఉన్నబాక్సైట్ కొండల ప్రాంతంలో భారీ అక్రమ నిర్మాణలు దర్జాగా జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.. ఒకసక్రమ భవనం నిర్మించాలంటేనే పంచాయితీ రెవెన్యూ ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి అదే అక్రమ నిర్మాణం భవనం అయితే అధికారులు వెంటనే దానిని కూల్చి వేయాలి. ఇక్కడ మాత్రం అలా జరగడం లేదు. పంచాయితీ రెవెన్యూ అధికారులు అక్రమ రిసార్ట్స్ నిర్మాణదారులతో ముందుగానే కుమ్మక్కై భారీ లంచాలు స్వీకరించి భారీ అక్రమ నిర్మాణాలున్ని ప్రోత్సహిస్తున్నట్లు ఇక్కడ చర్చ జరుగుతుంది.ఇది ఇలా ఉంటే గతంలో శు ంకరమెట్ట పరిధిలోని ప్రస్తుత భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న పరిసర ప్రాంతాలలో బాక్సైట్ నిక్షేప కొండలుగా ప్రభుత్వం గుర్తించింది. అంతేకాకుండా ఆ సమీప గ్రామాలను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం కూడా జరిగింది .అయితే ఇప్పుడు మాత్రం విశాఖ ఋషికొండ రాజమహలు ను తలపించేలా ఇక్కడ భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఏ అధికారి పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ప్రజా సంఘాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. అక్రమం నిర్మాణం చేపడుతున్న వ్యక్తి తన పలుకుబడితో ధన బలంతో స్థాన బలంతో అధికారులను గుప్పెట్లో పెట్టుకొని నాయకులను మభ్యపెట్టి జీప్లెస్ అక్రమ రిసార్ట్స్ నిర్మాణలు సాగిస్తున్నట్లుగా ఇక్కడ కథనాలు వినిపిస్తున్నాయి. . ఇది ఇలా ఉండగా భారీ అక్రమ రిసార్ట్స్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం రిజర్వే ఫారెస్ట్ గా కొంతమంది భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వం పోడుపట్టాలు కేటాయించిన ప్రాంతాలుగా కూడా చెప్పుకుంటున్నారు. ఒకవేళ రిజర్వు ఫారెస్ట్ ప్రాంతం అయితే అటవీ శాఖ అధికారులు నిర్మాణదారులపై కేసులు పెట్టవలసి ఉంటుంది పోడు పట్టా భూములు అయితే పోడు వ్యవసాయం చేయవలసి ఉంటుంది ఇటువంటి ఏమి కాకుండా అందుకు విరుద్ధంగా గంగా గుడి సమీపంలో భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంది. ఈ అక్రమ అత్యాధునిక జీ ప్లస్ నిర్మాణాలు వెనుక మైదాన ప్రాంత బడాబాబుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది.దీనిపై అధికారులకు తెలిసి కూడా ఎందుకు విచారణ చేపట్టడం లేదని చర్యలు తీసుకోవడం లేదని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ లేక గిరిజన పోడు పట్ట భూమూలా ,ప్రభుత్వ గుర్తించిన బాక్స్ సైట్ నిషేద ప్రాంతమా అధికారులు విచారణ చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గిరిజనులు గిరిజన సంఘాల



నాయకులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సుంకరమెట్ట పంచాయతీ గంగాగుడి గ్రామ సమీపంలోబాక్సైట్ కొండల వద్ద గిరిజన చట్టాలనుకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ రిసార్ట్ నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చిజీ ప్లస్ అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని గిరిజనులు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు .అంతేకాకుండా నిర్మాణదారులకు సహకరిస్తున్న పంచాయితీ రెవెన్యూ ఇతర అధికారులపై కూడాశాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. మరో ఋషికొండలా మారిన సుంకరమెత్త బాక్సైట్ కొండవద్ద అక్రమ నిర్మాణ లాపై విశాఖ ఋషి కొండ పై స్పందించిన విధంగానే కూటమి ప్రభుత్వం స్పందిస్తుందా లేదో.. తదుపరి ఎటువంటి చర్యలు చేపడుతుందో వేచి చూడాల్సి ఉంది. కాగా సుంకారమెట్ట బాక్సైట్ కొండ వద్ద మరో రుసికొండ ఇక నిర్మాణాలను అత్యాధునిక నిర్మాణాలను స్థాపించేలా జి ప్లస్ అక్రమ నిర్మాణాలపై పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ను ఆంధ్రప్రభ వివరణ కోరగా తక్షణమే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను పంపించి సమగ్ర విచారణ చేపడతామని విచారణలో వెల్లడైన అంశాలు పై తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అపూర్వ సమ్మేళనం...

**. . . చిన్ననాటి తీపి గుర్తులను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు**
**. . . అపురూప క్షణాలను చరవాణుల్లో బంధీ**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బాల్యం మరువలేని జ్ఞాపకం. వృత్తి, ఉద్యో గ, వ్యాపార రీత్యా ఏ స్థాయిలో ఉన్న చిన్ననాటి మిత్రులు కనిపిస్తే తెలియకుం డానే చిన్నపిల్లలం అయిపోతాం.. బడిలో చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులు తలచుకుంటూ ఆనందంలో మునిగి తేలుతాం. సెయింట్ మేరీ హై స్కూల్ పాఠ శాల పూర్వ విద్యార్థులు ఇందూర్ లో అడుగడుగునా అలాంటి జ్ఞాపకాల దొంత రలే కనిపించాయి. నిజామాబాద్ నగరం లోని ఖిల్లా రోడ్డు వద్ద గల సెయింట్ మేరీ హై స్కూల్ పాఠశాలలో 1998-99 సంవ త్సరం 10వతరగతి బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు సమ్మేళనము ఆదివారం సందడిగా సాగింది. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం దరూ నిజామాబాద్ నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ లో నిర్వ హించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఒక వేదికగా కలిశారు. ఇన్ని సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలుసుకోవడంతో పండగ వాతావరణాన్ని నెలకొంది. వారి సంతోషానికి అవధులు లేవు. ఆనందాల నవ్వులే వెల్లివిరిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు చిన్ననాటి స్నేహితులను కలిసి బాల్యస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఈ సంద ర్భంగా అలనాటి గురువులను సన్మానించారు. ఆత్మీయ ఆలింగనాలు.. పలకరింపులు.. ఆటలపాటలతో అలరించారు. అపురూప క్షణాలను చరవాణుల్లో బంధించారు. అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు. ప్రధానోపాధ్యాయులు రోజ్ మేరీ, ఉపాధ్యా యులు కిషోర్, ప్రవీణ్, మోహన్ ,లలిత, నిర్మల, విజయలక్ష్మి మహేష్ శంకర్, పూర్వ విద్యార్థులు నరేష్, భగవాన్ దాస్, కార్తీక్, సతీష్, ఖవి ఉద్దీన్, ముదాసర్, కృష్ణ పటేల్, ఆనంద్ , లావ ణ్య, రాజేశ్వరి, కపిల పాల్గొన్నారు.

## పచ్చల నడుకుల గ్రామంలో రుణమాఫీ సంబరాలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పచ్చల నడుకుల గ్రామంలో గ్రామ రైతులు, యువకులు, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీ.ఎం. రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో టపాసులు కాల్చి, బాలసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తోపాటు, రైతులు, యువ రైతులు, కాంగ్రెస్ నాయకులు బాలసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తోపాటు, రైతులు, యువ రైతులు, కాంగ్రెస్ నాయకులు సీ.ఎం.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి గానీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు ఏకకాలం ఏకకాలంలో చేసిన నేత లేదని, సీఎం రేవంత్ రెడ్డి కె ఆ ఘనత సాధించడమే కాకుండా, రైతుల గుండెల్లో నిల్చారని గ్రామ రైతులు యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డికి సీ.ఎం. రేవంత్ రెడ్డి తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అందించడం పట్ల అన్వేష్ రెడ్డిని గ్రామ రైతులు, యువ రైతులు, యువకులు, నాయకులు పూలమాలలు వేసి,శాలువలు కప్పి ఏకకాలంలో చేసిన నేత లేదని, సీఎం రేవంత్ రెడ్డి కె ఆ ఘనత సాధించడమే కాకుండా, రైతుల గుండెల్లో నిల్చారని గ్రామ రైతులు యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డికి సీ.ఎం. రేవంత్ రెడ్డి తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అందించడం పట్ల అన్వేష్ రెడ్డిని గ్రామ రైతులు, యువ రైతులు, యువకులు, నాయకులు పూలమాలలు వేసి,శాలువలు కప్పిఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

STAY CONNECTED
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

# ఖమ్మం నివాసి వీరభద్రచారి కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం

**-టిబెటన్ డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ.**

**-న్యూఢిల్లీలో అట్టహాసంగా అవార్డు స్వీకరణోత్సవం.**

అక్షర విజేత ఖమ్మం:-
ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఖమ్మంజిల్లాకు చెందిన రామడుగు వీరభద్రచారికి ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారిచే అత్యంత ప్రాచుర్యం పొందిన ఐకానిక్ పీస్ గౌరవ డాక్టరేట్ అవార్డును టిబెటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య యేషి ఫుంట్సోక్ చేతుల మీదుగా వీరభద్ర చారి అందుకున్నారు. శనివారం రాత్రి న్యూఢిల్లీలోని రఫీ మార్గ్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా రఫీ మార్గ్ లో జరిగిన వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఖమ్మంలోని వీడియోస్ కాలనీకి చెందిన రామడుగు వీరభద్రచారి ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద, మద్యతరగతి వర్గాలకు దాదాపు 430 మందికి సురక్షిత కాన్పుల వైద్య సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ ఆవార్డు దక్కింది. ఐకానిక్ పీస్ ఆవార్డు కౌన్సిల్ వారిచే వీరభద్రచారి 1984లో గ్రామ అధికారి పట్వారి గాను,2000 సంవత్సరంలో రెవిన్యూ గ్రామ పరిపాలన అధికారిగాను, గ్రామ అభివృద్ధి అధికారిగాను, 2017లో రిజర్వ్ పంచాయితి అధికారిగాను వివిధ హోదాలలో ఆయన విధులు నిర్వహించారు. 2015లో ఆయన పదవి విరమణ పొందారు. అల్లోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వంశపారపర్యంగా వైద్య సేవలనుకొనసాగిస్తూ ఉండేవారు. ఆయన చేసిన సేవలకుగాను గతంలో సంగం అకాడమీ వారిచే నేషనల్ యూనివర్శిటి ఆవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే



రవీంద్రనాథ్ ఠాగుర్, ప్రైడ్ అవార్డు 2024, విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వారిచే విశ్వకర్మ లెజెండరీ ఆవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్ వారికి గౌరవ డాక్టరేట్ ఆవార్డులను పొందారు. రామభద్ర ఆయుర్వేద మూలిక యోగ పీఠం ఖమ్మం వారిచే ప్రతి ఆయుర్వేద ఇమ్యూనికేషన్ స్వర్ణబిందు ప్రాశన ఉచిత చుక్కల మందును అందిస్తూ వస్తున్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రస్తుతం ఆయన న్యూఢిల్లీలో జరిగిన వేడుకల్లో అట్టహాసంగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి విజయ్ సంప్లా, రాజ్యసభ సభ్యులు నరేష్ బన్సల్, ఐపీఎస్ అధికారి సచిన్ గుప్తా, నేపాల్ రాష్ట్ర పునర్ స్థాపన మంచ్ బిష్ణు ప్రసాద్ బర్శల్, అంతర్జాతీయ సింగర్ బ్రహ్మ పాల్, ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ చైర్ పర్సన్ సుస్మిత పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అజ్జమర్రి గ్రామంలో అక్రమంగా ఎయిర్టెల్ సెల్ టవర్

**గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా టవర్ నిర్మాణం**

**సెల్ టవర్ కి గ్రామ పంచాయతి తీర్మానం అవసరం లేదని అంటున్న ఎంపిఓ శరత్ రెడ్డి**

**ప్రైవేట్ కరెంటు మీటరు బిగించిన సెల్ టవర్ యాజమాన్యం**

**చోద్యం చూస్తున్న పంచాయతీ మరియు విద్యుత్ శాఖ అధికారులు**

**సెల్ టవర్ తొ మానవుల, పక్షుల, జంతువుల వన్యప్రాణుల మనుగడకు ముప్పు**

**అజ్జమర్రి యువకుడు అరుణ్ గౌడ్ ఆవేదన, సెల్ టవర్ పై చర్యలకు విజ్ఞప్తి**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం చిలప్ చెడ్ మండలం అజ్జమర్రి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎయిర్టెల్ సంస్థ సెల్ టవర్ ఏర్పాటు చేసింది. ఈ సెల్ టవర్ వల్ల మానవుల, పక్షుల, జంతువుల వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అదే గ్రామానికి చెందిన అరుణ్ గౌడ్ అనే యువకుడు విలేకరుల దృష్టికి తీసుకువచ్చాడు. ఈ సెల్ టవర్ వల్ల మానవ మనుగడకె కాకుండా సమస్త జీవరాసులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపాడు. మనుషులే కాకుండా సెల్ టవర్ నుండి వచ్చే రేడియేషన్ వల్ల జంతువులు, పక్షులు, వన్యప్రాణులకు ప్రాణ నష్టం ఉందని ఆవేదన చెందారు. సెల్ టవర్ రేడియేషన్ వల్ల గర్భిణీ స్త్రీలకు అబార్షన్ లు అయ్యే అవకాశం ఉందని అన్నారు. అంతే కాకుండా పుట్టే బిడ్డలు కూడా అవిటివాళ్లుగా పుట్టే అవకాశం ఉందని తెలిపారు. ఇట్టి విషయాన్ని స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శిని తాను సంప్రదించానని దానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన చెప్పాడని అన్నారు. అనుమతులు లేనప్పుడు చర్యలు ఎందుకు తీసుకోలేదని తాను ప్రశ్నించనని కార్యదర్శి సమాధానం చెప్పకుండా గమ్మున ఉన్నాడని చెప్పారు. అయితే మండల పంచాయతీ రాజ్ అధికారి ఎంపీఓ శరత్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రధించానని సెల్ టవర్ కి గ్రామపంచాయతి తీర్మానం అవసరం లేదని చెప్పాడని అన్నారు. గ్రామంలో ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేసే సెల్ టవర్ కి గ్రామపంచాయతీ తీర్మాణం అవసరం లేదని ఎంపిఓ చెప్పడం విడ్డురంగా ఉందని దాంట్లో ఎలాంటి మతలబు దాగి ఉందొ చెప్పాలని అన్నారు. ఇదే విషయాన్ని తాను విద్యుత్ అధికారులను సంప్రదిస్తే తమకు ఎలాంట అనుమతులను సమర్పించలేదని సమాధానం ఇచ్చాడని చెప్పారు. కానీ సెల్ టవర్ కి మాత్రం విద్యుత్ మీటర్ బిగించినట్టు తాను గుర్తించానని అట్టి విషయాన్నీ ప్రశ్నిస్తే విద్యుత్ ఏఈ వాళ్ళు ప్రైవేట్ మీటర్ బిగించుకున్నారని సమాధానం ఇచ్చాడని తెలిపారు. కానీ ఒక కార్పొరేట్ సెల్ టవర్ సంస్థ కు ప్రైవేట్ మీటర్ ఎలా బిగిస్తారని ప్రశ్నించారు. విద్యుత్ అధికారులు ఇట్టి మీటర్ కి విద్యుత్ చార్జీల బిల్లు కూడా ఇయ్యడం విశేషమని



విస్మయం వ్యక్తం చేశారు. దీంతో గ్రామ పంచాయతీ కి చాలా నష్టం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతే కాకుండా జనజీవన వ్యవస్థ మీద ప్రభావం చూపే ఈ సెల్ టవర్ పై చర్యలు తీసుకోవాలని

# అసత్య ప్రచారాలను నమ్మకండి...

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
ప్యాకేజీలతో వార్తలు వ్రాయించుకొని బిఆర్ఎస్ పార్టీలో చొరబడాలనే కోవర్టు కు కుట్రలు పారవు.రెండుసార్లు 12000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచిన హనుమంతు నాయుడు బలమైన నాయకుడు కాదు కానీ,బంగ్లా ప్యాకేజీలతో బడుగులపై కోవటుగా పనిచేసినోడు బలమైన లీడర్ అయితాడా.బహుజనుల పైన అంత ప్రేమ ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో స్వంత కులం మహిళను ఓడించడానికి కేవలం బంగ్లా ప్యాకేజీలకు పావుగా మారిన వాడు ఈరోజు పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు అధిష్టానం ఇస్తాది అంటే ప్రజలు ఎలా నమ్ముతారు..ఆలి లేదు సూలి లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు ఉంది గొంగళ్ల రంజిత్ కుమార్ వ్యవహారం.పార్టీ లో చేరక ముందే ఇలాంటి అసత్య ప్రచారాలు ఎందుకు మీడియా సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోషల్ మీడియాలో మరియు వార్త కథనాల్లో వస్తున్న అసత్య ప్రచారాలపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గద్వాల నియోజకవర్గ ఆలైడీ ఓ బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పార్టీలో ఉన్నారని వారు అన్నారు.. గౌరవ పార్టీ అధిష్టానం కేటీఆర్ మరియు హరీష్ రావు కార్యకర్తలకు అండగా ఉండాలని వారికి సూచించారు అని మీడియా సమావేశం లో తెలిపారు.. పార్టీలో ఉన్నవారికే అధిష్టానం గుర్తిస్తుందని



కేటీఆర్ బాను హనుమంతుకి భరోసా ఇచ్చారని వారు తెలిపారు.మీడియా సమావేశం లో పాల్గొన్నవారు సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు,ఎల్లం దొడ్డి రాజు నాయుడు,బోయలగూడెం నాగరాజు, రాయపురం వీరేష్,మాచర్ల లోకేష్,చాగదోని ఎం డి బాబు,తుమ్మలపల్లి మద్దిలేటి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన లో ఉచిత మెడికల్ క్యాంపు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి:
కోరుట్ల నియోజకవర్గంలో పట్టణంలోని 15వ వార్డు హాజీపూర బస్తి దవాఖానలో వినాయక లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ ఏర్పాటు చేశారు. వినాయక డెంటల్ కేర్ ఆధ్వర్యంలో ఉదయం 10 నుండి 1 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంప్. 15వ వార్డు ప్రజలకు నమస్తే తెలుపుతూ ఈరోజు హాజీపూర లోని బస్తి దవాఖాన లో స్థానిక వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమల మధు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ప్రజలు అందరు ఉపయోగించుకోగలరు ఎవరైనా మీకు తెలిసిన పెషేంట్ లు ఉంటే పంపగలరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆడేపు హర్షిత ఎంబీబీఎస్ డి.ఎన్.పి పీడియాట్రిక్స్ (ఢిల్లీ), ఫెలోషిప్‌లు, నియోనాటాలజీలో, పిల్లల శిశువు వైద్యు నిపుణులు, డాక్టర్ ఆడేపూ అనురాగ్ బిడిఎస్, ఎండిఎస్, ప్రోస్తోడాంటిస్ట్ %ఢ% ఇంప్లాంటాల్జిస్ట్, పంటి వైద్య నిపుణులు. 15వ వార్డు వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమల మధు, తదితరులు పాల్గొన్నారు.

# 2024 బదిలీ అయిన సెకండ్ గ్రేట్ టీచర్లను అందరిని వెంటనే రిలీవ్ చేయాలి.టి టి యు తెలంగాణ టీచర్స్ యూనియన్ .



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా.టి టీ యు జిల్లా కార్యాలయం గద్వాల్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ నందు డిమాండ్ చేయడం జరిగినది.
2024 లోబదిలీ అయి ఇంకా కొత్త పాఠశాల లో చేరని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, 2013,2015 బదిలీ అయి 9,10 సంవత్సరాల నుంచి అదే స్థానాల్లో కొనసాగుతూ మరికొందరు 13,14 సంవత్సరాల నుంచి కూడా ఒకే స్థానంలో కొనసాగుతూ 2024 బదిలీలు కొత్త స్థానాలు పొందినప్పటికీ ఇప్పటివరకు సగం మంది ఉపాధ్యాయులను మరి కొంతమందికి ఎల్ పి సి ఇవ్వకపోవడం రిలీవ్ చేయకపోవడం బదిలీ అయిన ఆనందం కూడా లేకుండా పోయింది తక్షణమే స్కూళ్లలో ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఎస్జీటీలు సెకండ్ గ్రేడు టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము, అవసరమైన సిబ్బంది కోసం వాలంటరీల ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రిలీవ్ అయిన ఉపాధ్యాయులకు వెంటనే ఎల్ పి సి కూడా అందజేయవలసిందిగా కోరుతున్నాం,చాలామంది ఉపాధ్యాయులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సానుకూల దృష్టిలో తో ఆలోచించాలని కోరుతున్నాం, అనధికార ఉపాధ్యాయ రేషనైజేషన్

# షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపూజోత్సవము.



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారము నాడు ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరిగినది. కొందరు వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో గురు యొక్క ప్రాధాన్యత ను వివరించడం జరిగినది. 'గురు బ్రహ్మా గురు విష్ణు గురు దేవో మహేశ్వర' అని అంటారని, గురువు అనేవారు బ్రహ్మా విష్ణు తో సమానమని, వారు అందించే విజ్ఞానము నేటి సమాజంలో చాలా విలువైనదనితెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మరియు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

## బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు పాముకాటుకు గురై వనపర్తి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఖిల్లా గణపురం మండలం సోలిపురం గ్రామానికి చెందిన జగత్ రెడ్డిని వనపర్తి జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే పరమశించి పాముకాటుకు గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారుఅనంతరం కరెంట్ షాక్కు గురై మృతి చెందిన పెద్దగూడెం గ్రామ ఉందెకోటి మన్యం కుటుంబ సభ్యులను వనపర్తి జిల్లా ఆస్పత్రి మార్చూరి వద్ద పరామర్శించి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలు ఆదుకునేందుకు తగిన సహాయం చేస్తానని ఆయన తక్షణ సహాయంగా వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు పట్టణంలోని 11వ వార్డుకు చెందిన యువకుడు సురేష్ గుండెపోటుతో మృతి చెందాడని స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు, కుటుంబానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అధైర్య పడకూడదని ఆయన కుటుంబానికి భరోసా కల్పించారు అదేవిధంగా పెద్దమందడి మండలం చీకరుచెట్టు తండా మాజీ సర్పంచ్ సక్రు నాయక్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆదివారం ఆయన గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఅనంతరం ఖిల్లా గణపురం సోలిపురం గ్రామ పురోహితులు వెంకటేశ్వర్లు మృతి చెందారని సోలిపురం గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకటేశ్వర్లు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ పరామర్శలో ఎమ్మెల్యేలు వెంట పట్టణ మరియు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గద్వాల బిఆర్ఎస్ పగ్గాలు గొంగల రంజిత్ కి అధిష్టానం మొగ్గు చూపే అవకాశం ఉంది



అక్షర విజేత గద్వాల్ బ్యూరో

గద్వాల్ నియోజకవర్గం లో ఇప్పటికే రంజిత్ ప్రతి గ్రామాలలో తన కేడర్ను ఏర్పాటు చేసుకొని తనకంటూ ఒక స్థాయిని క్రియేట్ చేసుకుని అధికారం మన జాతుల్లో ఉండాలని నిత్యం ప్రజల్లో ఉండే నాయకులు రంజిత్ కుమార్.అధిష్టానం రంజిత్ కి మొగ్గు చూపే అవకాశం ఉంది కాబట్టి తీవ్రస్థాయిలో కార్యకర్తలు కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది. సమాచారం కూడా ఉంది, టిఆర్ఎస్ గద్వాల్ నియోజకవర్గం పగ్గాలు రంజిత్ చేతికి వెళితే కచ్చితంగా మళ్ళీ వచ్చే ఎలక్షన్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే గా అవకాశం ఉంది. కేసీఆర్ కేటీఆర్ కూడా సముఖంగా ఉన్నట్టు సమాచారం. రంజిత్ త్వరలో టిఆర్ఎస్ పార్టీలో చేరి గద్వాల్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జిగా ఉంటూ రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని గద్వాల నియోజకవర్గంలో జెండా ఎగరేస్తాడని సమాచారం.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఇంచార్జి కార్పొరేటర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని 31వ డివిజన్ లోని ఆటోనగర్ లో లోతట్టు ప్రాంతాల్లో , ఖాళీ స్థలాల్లో నీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఇంచార్జి కార్పొరేటర్ మునావర్ ఆలీ డివిజన్ లో పర్యటించి రోడ్లపై నిలిచిపోయిన నీటిని పరిశీలించారు. ఖాళీ స్థలాల్లో నిలిచిపోయిన నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో స్థానిక మున్సిపల్ అధికారులు యాకూబ్, అమీర్, రజాక్ లతో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డుపై నిలిచిపోయిన నీటిని తొలగించాలన్నారు.

## అత్యవసర సమయంలో డైల్ 100కు గాని, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 70056 ను గాని సంప్రదించాలి

## జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, వర్షాకాలం లో పలు జాగ్రతలు పాటించాలని జిల్లా ఎస్పీ సలహాలు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటం తో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనీ అన్నారు. కరెంటు స్తంభాలను, ట్రాన్స్ఫరమ్స్ ను ముట్టుకోవద్దని, చిన్నపిల్లలను వాటి నుండి దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పంట పొలాల దగ్గర రైతులు జాగ్రతగా వుండాలని సూచించారు.

చాలా సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకున్న పాడుపడ్డ ఇండ్లల్లో ఉండకూడదని, వర్షానికి గోడలు నాని కూలి, ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని, అలాగే పాడు పడ్డ బావులు, చుట్టూ కంచె లేని బావుల దగ్గరకు వెళ్లకుండా జాగ్రతగా ఉండాలని తెలిపారు.

జిల్లాలోని పలు గ్రామాలకు వెళ్లాలంటే వాగులు వంతెనలు దాటవలసి వుంటుంది కావునా ప్రజలు వరద ఉధృతిని గమనించి దాటలని,దాటుటకు అవకాశం లేనిచో పోలీసు అధికారులకు గాని ఇతర అధికారులకుగాని సమాచారం అందించాలని, వీలైతే వాగుకు ఇరువైపులా రహదారిపై కంచె వేసి తోటి ప్రయాణికులను అప్రమత్తం చేయాలని సూచించారు.

ఈదురు గాలులకు కరంట్ స్తంబాలు,చెట్లు విరిగి రోడ్లపై పడే అవకాశం వుంటుందని వర్షంతో రోడ్లు పూర్తిగా తడిసి ఉంటాయి,రోడ్లపై అక్కడక్కడ వున్న చిన్న చిన్న గుంటలు నీటితో నిండి వుంటాయి కావునా ప్రమాదలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నందున వాహన దారులు జాగ్రత్తగా గమ్యం చేరాలని సూచించారు.భారీ వర్షాల కారణంగా గ్రామాలకు వెళ్ళే రోడ్లు గాని, రహదారులు గాని, పొలాలకి వెళ్ళే బాటలు కొట్టుకోనిపోయే అవకాశం ఉంది. కావునా ఎక్కడైనా రోడ్లు, వంతెనలు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడినా పోలీస్ అధికారులకు, సంబందిత అధికారులకు తెలపాలని, వర్షాల వలన చెరువులు, కుంటలు, వాగులు నీటితో నిండి ఉప్పొంగుతుంటాయి, వాగులు ప్రమాద స్థాయిలో పరుగులు పెడుతున్న సమయం లో ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకూడదు.

భారీ వర్షాల వలన ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ప్రజలు తమ పరిధి లోని పోలీస్ స్టేషన్ అధికారులకు గాని డైల్ 100 కు గాని,జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 70056 కు గాని లేదా సంబంధిత అధికారులకు గాని ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి తెలిపినారు.

## పిల్లలు జనరల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలి

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ చంద్ర శేఖర్
- మంచి మార్గంలో పయనిస్తే ఫలితాలు
- ప్రెసిడెంట్ కొచ్చర్ల కమల రాణి
- ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు





అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో ఆదివారం బుద్ధ పూర్ణిమ(ధమ్మ చక్ర పరివర్తన దినం) వేడుకలు లక్ష్మీదేవిపల్లి మండలం కారు కొండ రామవరం బౌద్ధ ఆరామాలు వద్ద, ఆశ్రమ పాఠశాల సర్వరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ హాస్టల్ వార్డెన్ ని సన్మానించడం జరిగింది. తర్వాత పిల్లలతో మొక్కలు నాటించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ పిల్లలకు బౌద్ధం గురించి జనరల్ నాలెడ్జ్ పంచ శీలాల గురించి చెప్పడం జరిగింది. అనంతరం ప్రెసిడెంట్ కమల రాణి కొచ్చర్ల మాట్లాడుతూ మనసు ప్రశాంతత కోసం సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేవే లక్ష్యంగా ముందుకు పోతే ఊహించని ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. రోజుకో మొక్క నాటితే దాని ద్వారా మంచి ఆక్సిజన్ లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు మార్గంలోకి పయనించకుండా మంచి మార్గంలో ముందుకు పోయి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బిక్కులాల్, నబీ సాహెబ్, పార్వతి, బుచ్చయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెయిన్ డోర్ మండలంలోని పలు బాధ్యత కుటుంబాలను ఆదివారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. మెండోరా మండల కేంద్రానికి చెందిన వడ్ల రవి గుండె పోటుతో మరణించడం, అదే గ్రామానికి చెందిన మంగలి రాజు తల్లి కి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడం తో రెండు కుటుంబాలను సందర్శించి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరమర్శించారు. వెల్కమ్ టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనంత్ అమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని సందర్శించి పరమార్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట మెండోరా మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ ఎమ్మెల్యే ని సన్మానించిన రాయచూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు





అక్షర విజేత గద్వాల్ బ్యూరో

రాయచూరు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవి బోస్ రాజ్ లి గృహం నందు ఇటీవలే లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభ సందర్భంగా రాయచూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి బోస్ రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించి జరిగినది. ఈ కార్యక్రమంలో రాయచూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెహరన్ లో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరివినోద్ గల్ఫ్ దేశమైన బెహరన్ లో గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన మాకూరి వినోద్ కుటుంబాన్ని బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి ఆదివారం పరామర్శించారు. గల్ఫ్ లో మృతి చెందిన మాకూరి వినోద్ క్షమాన్ని స్వదేశానికి, స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తానని, మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
సోమవారం జూలై 22,2024
హైదరాబాద్

## సెమ్స్ ఒలంపియాడ్ నుంచి ప్లాటినం అచీవ్మెంట్ అవార్డు 2024




అక్షర విజేత పరిగి జులై
వికారాబాద్ జిల్లా పరిగి శ్రీ సరస్వతీ శిశుమందిర్ ప్రధానాచార్యులు కే మల్లేష్ ఈ అవార్డు అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషానన్ని ఇస్తూ నాపై మరింత బాధ్యత పెంచింది అన్నారు. అలాగే ఈ అవార్డు రావడానికి కారకులైన విద్యార్థులకు, ఆచార్య- మాతాజీలకు, పోషకులకు మరియు హితైషులకు యాజమాన్యనికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## ఏడుపాయల-ఘనపూర్ ఆనకట్ట ను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్



అక్షరవిజేత,పాపన్నపేట
ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో ఉన్న మధ్య తరహా నీటిపారుదల ఘానాపురం ప్రాజెక్ట్ ఆనకట్టను మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఆదివారం సాయంత్రం ఘణపురం ఆనకట్టను సందర్శించి వర్షాల వల్ల ఏర్పడే ప్రమాదాల గురించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరిస్తూ అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఏడుపాయల ఆలయానికి, ఘనాపూర్ మంజీర డ్యాం అనకట్టను చూడడానికి పర్యాటకులు, భక్తులు, సందర్శించడానికి వస్తుంటారని, మంజీర ప్రవాహము ఎక్కువగా ఉంటే యాత్రికులను అనుమతించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై నరేష్, ఏఎస్ఐ సంగమేశ్వర్,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెల్దేవరపల్లి రోడ్డుకు మోక్షం మెప్పడో



అక్షరవిజేత, దేవరకొండ
చందంపేట మండలంలోని తేల్దేవరపల్లి.. నక్కల గంటి ప్రాజెక్టు సమీపంలో గల రోడ్డు అధ్వానంగా మారింది అడుగడుగునా గుంతలు పడి ప్రయాణానికి అవకాశం లేకుండా పోయింది దీంతో దేవరకొండ నుండి బయలుదేరి కోరుట్ల నుండి తెల్ దేవరపల్లి వరకురోడ్డు వేయడానికి తవ్విన రోడ్డు నెలలు గడుస్తుంది కానీ రోడ్డు అధ్వానంగా మారడంతో ఆ ప్రాంతం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొనడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అడగగా నెల రోజులు పూర్తి చేస్తానని చెప్పిన నేటికీ నోచుకోలేదు ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఈ రోడ్డును వేయించాలని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు

## పాపన్నపేటలో వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలు బాబా కు క్షీరాభిషేకం-విశేష వస్త్రాలంకరణ



అక్షరవిజేత, పాపన్నపేట
మండల కేంద్రమైన పాపన్నపేట లో గురుపౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. అదివారం ఉదయం శ్రీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారి చెర్వుపల్లి విశ్వనాథ శర్మ అధ్యక్షతన వేదమంత్రోచ్చారణల మధ్య బాబా కు ఉదయం కాగడ హారతి, గణపతి పూజ,దత్తాత్రేయ స్వామి,రాధాకృష్ణల స్వామి వారికి ప్రత్యేక పూజలు,సాయిబాబా స్వామి వారికి 108 లీటర్ల పాలతో అభిషేక విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా కు వస్త్రాలంకరణ చేసి, వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. సాయిబాబా కు అర్చకులు విశ్వనాథ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, బాబా కు హారతి ని నివేదించారు. పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో సాయిబాబా ను దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. బాబా ను దర్శించుకున్న భక్తులకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలని అందజేసి, బాబా అనుగ్రహాన్ని అందజేశారు. దివంగత కాటేపల్లి మల్లయ్య కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో టి. రవీందర్, గజావాడ రాజేశ్వర్, నిట్టూరి నిటలాక్షప్ప, బీకొండ రాములు, డి కిషన్ రెడ్డి, బెజగం విట్టలేశ్వర్ , చీనూరి రాములు, ఎంపిటిసి మాజీ సభ్యులు ఆకుల శ్రీనివాస్,కూకుట్లసత్యనారాయణ, భూమాగౌడ్, వెంకటేశం, రుక్మయ్య,యువజన సంఘాల సభ్యులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ తమ సేవలందించారు.

## రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

### రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మాజీ సర్పంచ్ పోచయ్య



అక్షరవిజేత, మోమిన్ పేట్
రైతు పక్షపాతి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ సర్పంచ్ పోచయ్య అన్నారు. ఆదివారం మొమిన్ పేట్ మండల పరిధిలోని గోవింద పూర్ గ్రామంలో సీఎం కు పాలాభిసేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నెరవేర్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుపుకుందని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం శుభపరిణామమని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని అన్నారు. భవిష్యత్తులో ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా పరుగులు పెట్టడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రుణమాఫీ వలన రైతుల ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్,కావలి సురేందర్,కావలి కృష్ణ, సామ బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి రుణమాఫీ పేద రైతులకు ఆసరాగా నిల్లీచింది.



అక్షర విజేత మల్దకల్
మల్దకల్ మండల్ పరిధిలో అడవి రావులచెరువు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నరసింహులు మాట్లాడు తూ.. మల్దకల్ మండలము లో మా గ్రామంలో 68మందికి రైతులకు రుణమాఫీ కావడం సంతోషిస్తున్నారు, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మంచి నిర్ణయం రైతులపై తీసుకుంది అన్నారు.రైతులకు ఇంకా ఈ నాలుగున్నర సంవత్సరాలలో మంచి పథకాలు తీసుకురావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల ఆరోగ్య విస్తరణ అధికారిగా సుగుణాకర్



అక్షరవిజేత,టేక్మాల్ :
మండల ఆరోగ్య విస్తరణ అధికారిగా సుగుణాకర్ ఆదివారం నూతన బాధ్యతలు చేపటరు. అనంతరం అయన మాట్లాడుతూ గత ముదున్నర సంవత్సరాలనుండి టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్యూపుటేషన్ పై విధులు నిర్వహించడం జరిగిందనన్నారు. ప్రస్తుతం జరిగిన బదిలీల్లో రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలిపై వచ్చి పూర్తి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా పరిష్కరనికి కృషి చేస్తానని అన్నారు.

## పిట్లం లో గురు పౌర్ణమి వైభవోపేతంగా వేడుకలు



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్ల%శీ% మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించినట్లు అలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బాబాను సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ పూజారి తెలిపారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని పిట్లం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి దంపతులు సాయిబాబాకు బంగారం బొట్టు ను కానుకగా అందించారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన కారు ఆటో డ్రైవర్ మృతి





అక్షర విజేత ముదిగొండ:-
ఖమ్మం బోనకల్లు రోడ్ లో జగన్నాధపురం నామవరం మధ్యలో ఆటోను ఢీ కొట్టిన కారు ఆటో డ్రైవర్ ఒకరు మృతి చెందినారు ఖమ్మం అన్నం శ్రీనివాసరావు వారి బృందం డెడ్ బాడీని తీసుకెళ్తున్నారు పోలీసువారి సహకారంతో చింతకాని ఎస్ఐ గారు వారి యొక్క సిబ్బంది చాలా కష్టపడి దగ్గరుండి డెడ్ బాడీని ఖమ్మం మార్చురీ కి పంపిస్తున్నారు, వివరాలు తెలియాల్సి ఉంది.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
సోమవారం జులై 22,2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.
నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండలం లోని మోర్గి చౌరస్తా లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లీకార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు కార్యకర్తలతో కలిసి జరిపిన డా. పట్లొల్ల సంజీవ రెడ్డి శాసనసభ్యులు. అనంతరం కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసిన శాసనసభ్యులు. ఈ కార్యక్రమంలో మాణిక్ రావు మండల అధ్యక్షులు, గుండేరావు పాటిల్,శ్రీకాంత్ %జూఖఎం% ఛైర్మెన్,అంజి రెడ్డి %జూఖఎం% వైస్ చైర్మన్, జ్ఞానోబా పాటిల్,నారాయణ జాదవ్,బస్వరాజు, సంజూ పాటిల్,నరసప్ప %వఇ% ఎంపిటిసి,శ్రీనివాస్ రెడ్డి, సంతోష్,హన్మంతు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అత్యధిక వారంటీ గల బ్యాటరీ ఎక్సైడ్ బ్యాటరీ

### మన్నిక గల బ్యాటరీలలో ఎక్సైడ్ బ్యాటరీదీ మొదటి స్థానం

### ఎక్సైడ్ డిస్ట్రిబ్యూటర్ హెడ్ నాగరాజు




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
అత్యధిక వారంటి గల బ్యాటరీ ఎక్సైడ్ బ్యాటరీ అని ఎక్సైడ్ డిస్ట్రిబ్యూటర్ హెడ్ నాగరాజు అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో ఎక్సైడ్ మెకానిక్స్ మీట్ కార్యక్రమాన్ని స్థానిక ఎక్సైడ్ బ్యాటరీ డీలర్, అయ్యప్ప ఎక్సైడ్ బ్యాటరీస్ యజమాని జొన్నాల రవిశంకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్సైడ్ డిస్ట్రిబ్యూటర్ హెడ్ నాగరాజు, సేల్స్ ఆఫీసర్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అత్యధిక వారంటీ గల బ్యాటరీలు అందిస్తూ నెంబర్ వన్ స్థాయిలో ఎక్సైడ్ నిలుస్తుందని కొనియాడారు. మన్నికగల బ్యాటరీలలో ఎక్సైడ్ బ్యాటరీ మొట్టమొదటి స్థానంలో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఎక్సైడ్ చీఫ్ మెకానిక్స్ సురేష్, సోహేల్ తోపాటు వికారాబాద్ మెకానిక్కు, బ్యాటరీ ఎలక్ట్రీషియన్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.




# చిట్యాలలో తోడు దొంగల వ్యవస్థ

-పట్టని సర్కార్-గిట్టని యంత్రాంగం

-రేషన్ పరేషాన్ ఇది

-బియ్యం అక్రమార్కుల కోసమేనా?

-రేషన్ బియ్యం తరలింపుపై అధికారుల ఉదాసీనత

-రాష్ట్రాలు దాటుతున్న రేషన్ బియ్యం

-త్రిశంకు స్వర్గంలో సివిల్ సప్లై నిర్వహణ

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
పేదల కడుపు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యాన్ని అందిస్తున్న నేపథ్యంలో అదే అదునుగా భావించి అక్రమార్కులు పలువురు అధికారులతో కుమ్మక్కై వక్రమార్గంలో సంపాదనకు అలవాటు పడి లక్షలాది రూపాయలను దండుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని పేదలకు అందకుండా వక్ర మార్గ సంపాదనకు అలవాటు పడి అక్రమార్కులు పేదల నోటికాడి కూడును వ్యాపారంగా మార్చుకుని లక్షలకు పడగెత్తుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు రేషన్ బియ్యాన్ని అందిస్తున్న నేపథ్యంలో..దొడ్డు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడంతో..ప్రజలు తినలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు ముఠాగా ఏర్పడి..రేషన్ డీలర్లతో సయోధ్య కుదుర్చుకోవడంతో.. రేషన్ డీలర్లే బియ్యం మాఫియాకు ఏజెంట్లుగా మారి చిట్యాల మండలంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తూ..పేదల నోటికాడి కూడుతో వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అందించే దొడ్డు బియ్యంలో పలువురు మిల్లర్లు రూ.10తో అక్రమంగా విక్రయించుకుని సన్నగా చేసి అదే పేదలకు రూ.40లకు అమ్ముతూ అక్రమార్కులు కోట్లకు పరిగెత్తుతున్నారనే వార్తలు చిట్యాల మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. చిట్యాల మండలంలో సివిల్ సప్లై అధికారుల సాయంతో రేషన్ బియ్యాన్ని నూకలుగా అధికారుల సాయంతో రేషన్ బియ్యాన్ని నూకలుగా చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది. మండలంలోని ఒక గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కలిసి ఒక పెద్ద ముఠాగా ఏర్పడి రేషన్ దందాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, బియ్యం అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి, వారిపై కఠిన చర్యలు తీసుకొని, పేద ప్రజల నోటికాడి కూడుపై వ్యాపారం చేసే అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మా వంతు సహాయం మేము చేస్తామని ముందుకు వచ్చిన జీలుగుమిల్లి శ్రీ జగదాంబ ట్రాలీ ఆటో సభ్యులు






అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం.పోలవరం నియోజకవర్గం లోని వేలేరుపాడు మండలంలోని తుఫాను ప్రభావంతో వరద ముంపుకు గురైన పలు గ్రామాలలో శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సుమారు 500 కుటుంబాలకు ఆహారం. బిస్కెట్లు. రొట్టెలు. మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి మా యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని యూనియన్ అధ్యక్షులు గెడ్డం జనార్ధన్. వైస్ ప్రెసిడెంట్ నాగరాజు , ట్రెజరర్ దారా మనోజ్ కుమార్, సెక్రటరీ గుడ్ల రాంబాబు, జాయింట్ సెక్రటరీ నరసింహ తెలిపారు. ముంపు బాధితులకు సహాయం చేసినందుకు మండలంలోని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సునీల్,శ్రీనివాస రెడ్డి, బేతంపూడి రవీంద్ర, ప్రసాద్, దేవుడ్ రాజ్, రవి, పుల్లారావు,వాసా శ్రీను, మేకల ఆనంద్, సాయి, ప్రసన్న కుమార్, పిట్టా సుందర్రావు, మెడబలిమి శ్రీను, మోహన్, జుత్తుగా జగన్, యాసిన్, మోయేటి శ్రీనివాసరావు, సత్తెనపల్లి శంకర్రావు, కృష్ణ, మహేష్ , మంగరాజు, కక్కిరాల జగదీష్, రాంబాబు, వినోద్, కొప్పుల వినోద్,తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో వంట చేయడానికి మాకుఎంతో సహాయం చేసిన చీపు జగదాంబ కి యూనియన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే యూనియన్ అంత కలిసిమెలిసి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండండి. అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం.

అరకులోయ అక్షరవిజేత
గత ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గిరిజన గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం సూచించారు.వానలు ఉధృతంగా కురుస్తుండడంతో గ్రామాలలో ఎక్కడికక్కడ అపరిశుద్ధ్యం నెలకొని డయేరియా మలేరియా ఇతర ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు అంతా అప్రమత్తమై సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్యం వంతులను చేయాలని ఆయన కోరారు.ఎప్పటికప్పుడు గ్రామాల్ని సందర్శిస్తూ రోగ బాధితులను గుర్తిస్తూ వారికి తక్షణ చికిత్స అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు అధికారులు నిరంతరం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ప్రజల ప్రాణరక్షణ ప్రధాన బాధ్యతగా భావించి ఈ సీజన్లో ప్రబల వ్యాధుల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ గ్రామాలలో ప్రతి ఒక్కరిని అవగాహన పరచవలసిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారులపై ఉందని ఆయన తెలియజేశారు. ప్రజలంతా బాగుంటే మనమంతా బాగుంటామని దీని దృష్టిలో పెట్టుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సీజనల్ వ్యాధులను అడ్డుకట్ట వేయడానికి నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అంతేకాకుండా ప్రస్తుత భారీ వర్షాల కురుస్తుండంతో ప్రజలు కాచి వడబోసిన నీటినే సేవించే లా అధికారులు ప్రజలను చైకన్యపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు .అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా మనకు మనమే కృషిచేశాల వివిధ శాఖల అధికారులు ప్రజలను మమేకపరచాలని ఆయన కోరారు.

# కౌడిపల్లి జాతీయ రహదారి పై భారీ ప్రమాదం

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ నియోజక వర్గం కౌడిపల్లి గ్రామం జాతీయం రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి వెళుతున్న ఇండిగో కారు రోడ్డుపై వెళుతున్న గుర్రంను ఢీ కొట్టి మలుపు తిరిగి ఆగింది. అంతలోనే మెదక్ వైపు నుంచి వస్తున్న రెండు కార్లు గుర్రం ను ఢీకొట్టి వెంటనె కారును ఢీకొట్టగా కారులో ఉన్న ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి అందులో నలుగురు స్త్రీలు ఒకరు పురుషులు ఉన్నట్టు తెలిసింది. కాగ గుర్రంపై వెళుతున్న గొర్ల కాపరి కాలు ఫ్యాక్చర్ అయినట్టు తెలిసింది. క్షతగాత్రులను అంబులెన్స్ లో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి కి చికిత్స నిమిత్తం తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది. మూడు కార్లు నుజ్జు నుజ్జు అయ్యాయని స్థానికులు తెలిపారు. మెదక్ నుండి వస్తున్న రెండు కార్లలో ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవాడంతో భారీ ప్రాణ నష్టం తప్పింది. గుర్రం అక్కడికక్కడే మరణించి నట్లు సమాచారం.

